RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :220 సోమవారం , డిసెంబర్ 1, 2025, పేజీలు -20 వెల :5/-

# క్రమశిక్షణకు దక్కిన కాంగ్రెస్ పీఠం..!

- కాంగ్రెస్ కార్యకర్తల తో ఉత్సాహంగా సాగిన ర్యాలీ
- డిసిసి అధ్యక్షునిగా సంగీతం శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం
- హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ రాజ్యసభ సభ్యులు హనుమంతరావు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, నవంబర్ 30 :** రాజన్న సిరిసిల్ల జిల్లా డిసిసి అధ్యక్షుడుగా సంగీతం శ్రీనివాస్ నియామకం కాగా ఈరోజు ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు లు హాజరుకాగా కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా సంగీతం శ్రీనివాస్ నియామకం కాగా మంత్రి పొన్నం ప్రభాకర్ సంగీతం శ్రీనివాస్ చేత జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ధైర్యంగా పల్లెల్లో కి వెళ్ళండి, కాంగ్రెస్ పార్టీ పథకాలను వివరించి సర్పంచ్ ఎన్నికల్లో గెలవండి అని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.సిరిసిల్ల ప్రాంతం కాంగ్రెస్ కు పట్టు ఉన్న ప్రాంతం కాని దురదృష్టవశాత్తు ఇక్కడ గెలవలేక పోయాం అని అన్నారు.నియోజక వర్గం కు 3,500 ల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని,ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించి ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లాలని **-మిగతా2లో**

# భవిష్యత్ కోసం పారదర్శక పాలసీలు




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్లపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో ముఖ్యమంత్రి మాట్లాడారు. డిసెంబరు 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆదాయం పెంచుతామని..పేదలకు పంచుతామని వివరించారు. తెలంగాణకు రెండో మణిహారం రెడీ చేసుకుంటున్నామని.. **-మిగతా2లో**

# తెలంగాణలో మరో 4 విమానాశ్రయాలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో సీఎం, మంత్రులు మీడియా సమావేశం నిర్వహించారు. బలమైన ఆర్థిక రాష్ట్రంగా నిలదొక్కుకునేందుకు విజన్ డాక్యుమెంట్ తయారు చేసినట్టు ముఖ్యమంత్రి చెప్పారు.విజన్ డాక్యుమెంట్ 2047లో విజన్, స్ట్రాటజీ.. రెండు ప్రధాన అంశాలని వెల్లడించారు. "ఆదాయం పెంచి.. పేదలకు పంచే విధానంతో బలమైన ఆర్థిక వ్యవస్థను తయారు చేస్తాం. తెలంగాణలో మరో 4 విమానాశ్రయాలు తీసుకొస్తున్నాం" అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.



## తెలంగాణలో ప్రజా పాలన ఉత్సవాలు..

### డిసెంబర్ 1 నుంచి 13 వరకు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదేళ్లు పూర్తి కావడం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవడంతో రాష్ట్రవ్యాప్తంగా 'ప్రజా పాలన ఉత్సవాలు' ఘనంగా నిర్వహించబోతున్నారు. డిసెంబర్ **-మిగతా2లో**

# రాహుల్ గాంధీకి కేటీఆర్ సంచలన లేఖ




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆదివారం బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రవేశపెట్టిన హైదరాబాద్ ఇండస్ట్రీయల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్‌మేషన్ పాలసీ ను స్వతంత్ర భారతదేశంలో అతిపెద్ద భూ కుంభకోణాల్లో ఒకటని ఆరోపణలు చేశారు. అత్యంత అవినీతితో కూడుకున్న ఈ విధానం తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర ఆందోళన, అనుమానాలు కలిగిస్తోందని విమర్శించారు.రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాల గురించి కాంగ్రెస్ హై కమాండ్‌కు తెలుసా.. లేకపోతే కావాలని మౌనంగా ఉన్నారా అని ప్రశ్నించారు. ఈ అవినీతి కారణంగా అత్యంత విలువైన ప్రభుత్వ భూములను ప్రైవేట్ సంస్థలు వాటి అసలు మార్కెట్ విలువలో నామమాత్రపు ధరకే పూర్తిగా **-మిగతా2లో**



# మరో 37 మంది మావోయిస్టుల లొంగుబాటు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దంతెవాడ జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న 'లోన్ వర్రాటు', 'పూనా మర్గం' (పునరావాసం ద్వారా పునరుజ్జీవనం) పథకాలకు ఆకర్షితులై 37 మంది మావోయిస్టులు ఆదివారం లొంగిపోయారు. వీరిలో 27 మందిపై మొత్తం రూ. 65 లక్షల రివార్డు ఉందని అధికారులు వెల్లడించారు.హింసామార్గాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలిసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ పునరావాస విధానంపై తమకు పూర్తి నమ్మకం ఉందని లొంగిపోయిన మావోయిస్టులు పేర్కొన్నారు. దంతెవాడలోని డీఆర్‌జీ కార్యాలయంలో పోలీసు, సీఆర్‌పీఎఫ్ ఉన్నతాధికారుల సమక్షంలో వీరు లొంగిపోయారు. వీరిలో 12 మంది **-మిగతా2లో**



# ఓటర్ల జాబితా ఎస్ఐఆర్ గడువు పొడిగింపు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాలలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) మొత్తం షెడ్యూల్‌ను వారం రోజులు పొడిగిస్తున్నట్లు భారత ఎన్నికల సంఘం ఆదివారం ప్రకటించింది. గణనఫారమ్ పంపిణీ డిసెంబర్ 4కి బదులుగా డిసెంబర్ 11 వరకు కొనసాగుతుందని ఇసిఐ ఒక ప్రకటనలో తెలిపింది.డిసెంబర్ 9న ప్రచురించాల్సిన ముసాయిదా ఓటర్ల జాబితా డిసెంబర్ 16న ప్రచురించబడుతుందని పేర్కొంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7న విడుదల కావాల్సిన తుది ఓటర్ల జాబితాను ఫిబ్రవరి 14 ప్రచురించనున్నట్లు వెల్లడించింది. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ చేపట్టనున్నట్లు ఇసిఐ అక్టోబర్ 27న ప్రకటించిన సంగతి తెలిసిందే.

# జాగృతి జనంబాట యాత్రపై కవిత మరో కీలక నిర్ణయం




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత 'జాగృతి జనంబాట యాత్ర'పై మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. డిసెంబర్ 4వ తేదీ నుంచి జనంబాట కొనసాగించాలని నిర్ణయించారు. అక్టోబరు 25వ తేదీన నిజామాబాద్‌లో కవిత జనంబాట యాత్ర ప్రారంభించిన విషయం తెలిసిందే. మహబూబ్‌నగర్, కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, హన్మకొండ, నల్గొండ, మెదక్, ఖమ్మం, రంగారెడ్డి, వనపర్తి, కామారెడ్డి జిల్లాల్లో యాత్ర పూర్తి చేశారు. కామారెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ రావడంతో గ్రామీణ జిల్లాల్లో యాత్రను నిలిపివేశారు కవిత. గ్రామ పంచాయతీ ఎన్నికల **-మిగతా2లో**

# నల్గొండలో సర్పంచ్ అభ్యర్థి భర్త కిడ్నాప్..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం గ్రామ పంచాయతీలో ఓ సర్పంచ్ అభ్యర్థి భర్త కిడ్నాప్ అయ్యారు. ఆయన భార్యను నామినేషన్ వేయకుండా అడ్డుకునే ప్రయత్నంలో భాగంగానే ఇలా చేసినట్లు తెలుస్తోంది.

**అసలేం జరిగిందంటే.?**

తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి బీసీ మహిళకు రిజర్వేషన్ కేటాయించారు ఎన్నికల అధికారులు. దీంతో ఆ ఎన్నికను ఏకగ్రీవం చేసేందుకు మరో సర్పంచ్ అభ్యర్థి భర్త ప్లాన్ చేసినట్టు తెలుస్తోంది. ప్రణాళిక అమలులో భాగంగా మామిడి నాగమ్మ అనే మహిళను ఎన్నికల పోటీ నుంచి తప్పించే ప్రయత్నంలో..**2లో**






# నేటి నుంచి పార్లమెంట్

- -పది బిల్లుల ఆమోదానికి జాబితా
- -పౌర అణు ఇంధన రంగంలో ప్రయివేటు రంగాన్ని ఆహ్వానించే బిల్లు
- -చండీగఢ్ అధికార పరిధి బిల్లుపై ఏకమైన పంజాబ్ రాజకీయ పార్టీలు వెనక్కి తగ్గిన కేంద్ర ప్రభుత్వం
- -నేడు అఖిలపక్ష సమావేశం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19 వరకు జరిగే ఈ సమావేశాల్లో పది బిల్లులను ఆమోదించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం జాబితా చేసింది. మొత్తం 19 రోజులు సాగే ఈ సమావేశాల్లో 15 రోజులు ఉభయసభలు భేటీ **-2లో**

# యూకేలో భారత యువకుడి దారుణ హత్య



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** యూకేలో భారత విద్యార్థి దారుణ హత్యకు గురయ్యాడు. యూకేలోని వోర్‌స్టర్ లో నవంబర్ 25న హరియాణాకు చెందిన విజయ్ కుమార్ షియోరాన్ (30) అనే యువకుడిపై గుర్తు తెలియని దుండగులు కత్తులతో దాడి చేసినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. **-మిగతా2లో**




## లారీని ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు.. ఇద్దరు మృతి

## తెలంగాణలో ప్రజా పాలన ఉత్సవాలు..

**-మొదటిపేజీ తరువాయి:** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదేళ్లు పూర్తి కావడం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవడంతో రాష్ట్రవ్యాప్తంగా 'ప్రజా పాలన ఉత్సవాలు' ఘనంగా నిర్వహించబోతున్నారు. డిసెంబర్ 1 నుంచి 9 వరకు రోజూ ఒక ఉమ్మడి జిల్లాలో ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. ప్రజలకు మరింత చేరువయ్యే పాలన, పారదర్శకత, వేగవంతమైన అభివృద్ధి.. ఇవే మా ప్రభుత్వ లక్ష్యాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ సందర్భంగా చెప్పారు. ప్రజా పాలన ఉత్సవాల ద్వారా గత రెండేళ్లలో చేసిన పనులను ప్రజల ముందుంచుతూనే, 2047 నాటికి తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దే విజన్‌ను పంచుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ ఈ ఉత్సవాల్లో భాగం కావాలని ప్రభుత్వం ఆహ్వానిస్తోందన్నారు. ప్రధాన షెడ్యూల్: డిసెంబర్ 1 : మక్తల్‌లో ఉత్సవాలు ప్రారంభం (మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు) డిసెంబర్ 1 నుంచి 9 వరకు: ప్రతిరోజూ ఒక ఉమ్మడి జిల్లాలో కార్యక్రమం. సీఎం రేవంత్ రెడ్డితో పాటు సంబంధిత ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటారు. డిసెంబర్ 6: హైదరాబాద్‌లోని యూనివర్సిటీలో ఉత్సవాలు – సీఎం రేవంత్ రెడ్డి హాజరు, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు డిసెంబర్ 8 – 9: ఫ్యూచర్ సిటీలో భారీ కార్యక్రమాలు 8వ తేదీ: గడిచిన రెండేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరణ 9వ తేదీ: "తెలంగాణ విజన్-2047" డాక్యుమెంట్ భారీ ఈవెంట్‌లో విడుదల. జాతీయ-అంతర్జాతీయ ప్రతినిధులకు ఆహ్వానం డిసెంబర్ 10 – 11: ఫ్యూచర్ సిటీలోని స్టాల్స్ సాధారణ ప్రజల సందర్శనకు ఓపెన్ డిసెంబర్ 13: ఉప్పల్ స్టేడియంలో అర్జెంటీనా ఫుట్‌బాల్ సూపర్ స్టార్ లియోనల్ మెస్సి పాల్గొనే ఫ్రెండ్లీ మ్యాచ్ – ఉత్సవాలకు గ్రాండ్ ఫినిష్! ఇలా ఉండగా, డిసెంబర్ 13న మెస్సి మ్యాచ్ కోసం టికెట్ల బుకింగ్స్ త్వరలో ప్రారంభం కానున్నాయి.

## మరో 37 మంది మావోయిస్టుల లొంగుబాటు

**-మొదటిపేజీ తరువాయి:** వీరిలో 12 మంది మహిళలు కూడా ఉన్నారు. వారి నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా దంతెవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ మాట్లాడుతూ.. "మా నిరంతర ప్రయత్నాలు, స్థానిక ప్రజల మద్దతు ఫలించాయి. అడవుల్లో జీవించడం కష్టంగా మారిందని, పోలీసులు అన్ని ప్రాంతాలకు చేరుకుంటున్నారని, గ్రామస్తుల నుంచి కూడా మద్దతు లభించడం లేదని లొంగిపోయిన వారు చెబుతున్నారు" అని వివరించారు. లొంగిపోయిన వారిలో కొందరు సీనియర్ మావోయిస్టు కమాండర్లకు బాడీగార్డులుగా పనిచేసిన వారు కూడా ఉన్నారని తెలిపారు.

## జాగృతి జనంబాట యాత్రపై కవిత మరో కీలక నిర్ణయం

**-మొదటిపేజీ తరువాయి:** గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ లేని మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో డిసెంబరు నాలుగో తేదీ నుంచి ఏడో తేదీ వరకు యాత్ర నిర్వహించాలని భావించారు. ఈ మేరకు తెలంగాణ జాగృతి కార్యాలయం సవరించిన షెడ్యూల్‌ను ఆదివారం ప్రకటించింది. హైదరాబాద్ జిల్లాలో డిసెంబర్ 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు యాత్ర చేపట్టనున్నారు కవిత. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 18,19 తేదీల్లో, గద్వాల జిల్లాలో 21, 22 తేదీల్లో యాత్ర నిర్వహించనున్నారు. యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, సూర్యాపేట, సిరిసిల్ల, జనగామ, భూపాలపల్లి, ఆసిఫాబాద్, సంగారెడ్డి, వికారాబాద్, ములుగు, జగిత్యాల, మహబూబాబాద్, నిర్మల్, నారాయణపేట, సిద్ధిపేట, మంచిర్యాల జిల్లాలో ఫిబ్రవరి మూడో వారం వరకు యాత్ర కొనసాగించనున్నారు కవిత.

## నల్గొండలో సర్పంచ్ అభ్యర్థి భర్త కిడ్నాప్..

**-మొదటిపేజీ తరువాయి:** తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి బీసీ మహిళకు రిజర్వేషన్ కేటాయించారు ఎన్నికల అధికారులు. దీంతో ఆ ఎన్నికను ఏకగ్రీవం చేసేందుకు మరో సర్పంచ్ అభ్యర్థి భర్త ప్లాన్ చేసినట్టు తెలుస్తోంది. ప్రణాళిక అమలులో భాగంగా మామిడి నాగమ్మ అనే మహిళను ఎన్నికల పోటీ నుంచి తప్పించే ప్రయత్నంలో.. ఆమె భర్త మామిడి యాదగిరిని కిడ్నాప్ చేసినట్టు సమాచారం. కిడ్నాపర్లు యాదగిరికి మూత్రం తాగించి, చిత్రహింసలు పెట్టి చివరకు పోలీసులకు అప్పగించారు. ఇదే సమయంలో యాదగిరి భార్య నామినేషన్ వేయడంతో కిడ్నాప్ ప్లాన్‌కు తెరపడినట్టయింది. అయితే.. కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులైన సందీప్ రెడ్డి అనే వ్యక్తి ఈ కిడ్నాప్ చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ కిడ్నాప్ ఘటనపై స్థానిక మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ, భాస్కర్ రావులు జిల్లా ఎస్పీని ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలంటూ బాధితులు పోలీస్ స్టేషన్‌లోనే బైఠాయించారు.

## యూకేలో భారత యువకుడి దారుణ హత్య

**-మొదటిపేజీ తరువాయి:** యూకేలో భారత విద్యార్థి దారుణ హత్యకు గురయ్యాడు. యూకేలోని వోర్స్టర్‌లో నవంబర్ 25న హరియాణాకు చెందిన విజయ్ కుమార్ షియోరాన్ (30) అనే యువకుడిపై గుర్తు తెలియని దుండగులు కత్తులతో దాడి చేసినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించగా..చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఈ కేసులో ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామన్నారు. హరియాణాకు చెందిన విజయ్ కుమార్ షియోరాన్ ఈ ఏడాది ప్రారంభంలో ఉన్నత చదువుల కోసం యూకేకు వెళ్లినట్లు కుటుంబసభ్యులు పేర్కొన్నారు. అంతకు ముందు అతడు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్‌లో ఉద్యోగం చేసేవాడని.. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి జనవరిలో బ్రిటన్‌కు వెళ్లినట్లు పేర్కొన్నారు. విజయ్ కుమార్ మృతదేహాన్ని వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకురావడానికి సహాయం చేయాలని కోరుతూ మృతుడి కుటుంబసభ్యులు విదేశాంగ మంత్రిత్వ శాఖ , హరియాణా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీలను సంప్రదించారు.

# క్రమశిక్షణకు దక్కిన కాంగ్రెస్ పీఠం..!

**-మొదటిపేజీ తరువాయి:** మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని,ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించి ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. సిరిసిల్ల జిల్లా కు ఉమ్మడి జిల్లా మంత్రులం అన్ని రకాలుగా అండగా ఉంటామని కాంగ్రెస్ ప్రజా సంక్షేమ పథకాలు ఇంటింటికి వెళ్ళి వివరించాలన్నారు. పంచాయతీ ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగరాలన్నారు.నాడు ప్రజా సమస్యలు ప్రభుత్వ దృష్టిలో పెట్టడానికి, ప్రభుత్వం పై ఒత్తిడి తేవడానికి పాదయాత్ర చేస్తే, అరెస్ట్ చేశారని అన్నారు. స్థానిక ఎన్నికల్లో పోటికి ముందుకు రండి, మీకు మేం అండగా ఉంటాం అని కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నేతన్నలకు గత ప్రభుత్వం పెట్టిన పెట్టిన భకాయిలను ప్రస్తుత ప్రభుత్వంలో చెల్లించామన్నారు.నేత కార్మికులకు సంక్షేమ పథకాలు అందించామన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు తెగి మూడేళ్లు అవుతుంది అని కాళేశ్వరం ప్రాజెక్టుతో చుక్క నీరు రాకున్నా ఎంతో పంట పండింది అని వారు ఆనాడు చెప్పుకున్నారని అన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికి ప్రాధాన్యత ఉంటుంది అని అనేందుకు నిదర్శనం సంగీతం శ్రీనివాస్ ఉదాహరణ అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక సమస్యలపై పోరాటాలు చేశాం అని అన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎప్పుడూ జరగని అభివృధి చేశాం అని అన్నారు. అనంతరం వి హనుమంతరావు మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గంలో చాలా సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు లేరు, ఆ దిశగా ప్రయత్నించాలి అని అన్నారు. దీక్షా దివస్ అంటా, ఏం చేసాడని దీక్షా దివస్ అంటున్నారు అని బిఆర్ఎస్ పై మండిపడ్డారు.సోనియమ్మ తెలంగాణ ఇస్తే వచ్చింది అని తెలంగాణ ఇవ్వకపోతే ఇవ్వాల నాంపెల్లి దర్గా వద్ద అల్లాకా నామ్ సే కుచ్ దేదే బాబా అంటూ ఉండేవాడివి అని అన్నారు.పార్లమెంటు లో బిల్లు పెడితే బిజెపి, బిఆర్ఎస్ ల అసలు రంగు తెలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# భవిష్యత్ కోసం పారదర్శక పాలసీలు

**-మొదటిపేజీ తరువాయి:** రాష్ట్రానికి నాలుగు కొత్త ఎయిర్ పోర్టులు రాబోతున్నాయని స్పష్టం చేశారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. అభివృద్ధి చెందిన తెలంగాణను అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్ కోసం పారదర్శక పాలసీలు తెస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ల గురించి వివరించారు. విజన్ డాక్యుమెంట్‌లో రెండు ప్రధాన అంశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఒకటి విజన్, రెండోది స్ట్రాటజీ ఉన్నాయని చెప్పుకొచ్చారు. అభివృద్ధి చెందిన తెలంగాణను అందించడమే లక్ష్యమని వ్యాఖ్యానించారు హైదరాబాద్ లోపలి ఏరియాలో వివిధ విభాగాల పాలన ఉందని తెలిపారు. అందుకే ఈ ప్రాంతం మొత్తాన్ని కోర్ అర్బన్ రీజియన్‌గా గుర్తించామని చెప్పుకొచ్చారు. కాలుష్య రహితంగా హైదరాబాద్‌ను మార్చాల్సి ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇఇవాళరేపు, ఎల్లుండి ఈ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను మంత్రులు, సంబంధిత విభాగాల అధికారులు తమ శాఖ పరిధిలోని ప్రతి అంశాన్ని చర్చించి క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని దిశానిర్దేశం చేశారు. డిసెంబరు 2వ తేదీ రాత్రికి అధికారులు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. డిసెంబరు 3, 4 తేల్లో అన్ని శాఖలు ఇచ్చిన నివేదికలను సీఎస్, స్పెషల్ సీఎస్ , సీఎంవో అధికారులు పరిశీలించి, అవసరమైన మార్పులు, చేర్పులను చేసి తుది ప్రతి సిద్ధం చేయాలని మార్గనిర్దేశం చేశారు. 6వ తేదీ సాయంత్రం వరకు తెలంగాణ రైజింగ్ విజన్ 2047 డాక్యుమెంట్ సంపూర్ణంగా సిద్ధం కావాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ రూపకల్పన కోసం పూర్తి సమయం కేటాయించాలని హుకుం జారీ చేశారు. గ్లోబల్ సదస్సు ఏర్పాట్లు నిర్వహణలో శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు.

# రాహుల్ గాంధీకి కేటీఆర్ సంచలన లేఖ

**-మొదటిపేజీ తరువాయి:** దీనివల్ల తెలంగాణ ప్రజలకు రూ.5 లక్షల కోట్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని కేటీఆర్ హెచ్చరించారు. హైదరాబాద్ నగరంలోని బాలానగర్, జీడిమెట్ల, సనత్‌నగర్, ఉప్పల్, మల్లాపూర్, రామచంద్రాపురం, హయత్‌నగర్ వంటి కీలక క్లస్టర్‌లలో గత ప్రభుత్వాలు సుమారు 9,300 ఎకరాల పారిశ్రామిక భూమిని కేటాయించాయని గుర్తుచేశారు. ఈ భూములను మొదట పారిశ్రామిక వృద్ధి, ఉపాధి కల్పన, దీర్ఘకాలిక ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి రాయితీ ధరలకు ఇచ్చారని పేర్కొన్నారు కేటీఆర్. అయితే, కొత్త కింద, పారిశ్రామిక భూములను కలిగి ఉన్నవారు ఇప్పుడు ఆ భూములను వాణిజ్య లేదా నివాస జోన్‌లుగా మార్చుకోవడానికి (సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం) విలువలో కేవలం 30శాతం మాత్రమే చెల్లిస్తే చాలని చెప్పుకొచ్చారు. ప్రస్తుత మార్కెట్ ధరల చాలా రెట్లు ఎక్కువగా ఉన్నప్పటికీ, ఈ విధానం ప్రజలకు దక్కాల్సిన ఆస్తులను తక్కువ ఖర్చుతో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి, లక్షల కోట్ల విలువైన భూమిని నామమాత్రపు ధరకు క్రమబద్ధీకరిస్తోందని తెలిపారు. వేల కోట్ల విలువైన ఆస్తుల మార్పిడికి 45 రోజుల్లో ఫాస్ట్-ట్రాక్ ఆమోదాలు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయంపై కూడా సందేహాలు వ్యక్తం చేశారు. ఇంత తొందరపాటుతో కూడిన ప్రక్రియలో పారదర్శకతలేదని, కేవలం డబ్బులు దండుకోవాలనే సరైన విచారణ లేకుండానే ఈ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తొందరపాటుతనం, ఈ మొత్తం పాలసీలో దాగున్న రాజకీయ అవినీతి అనేక ప్రశ్నలను లేవనెత్తుతోందని ధ్వజమెత్తారు. అలాగే, రాహుల్ గాంధీకి రెండు కీలక ప్రశ్నలు సంధించారు కేటీఆర్. తెలంగాణలో పెద్దఎత్తున జరుగుతున్న అక్రమాల గురించి వెంటనే స్పందించాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న రూ.5 లక్షల కోట్ల అవినీతి స్కామ్‌ని అడ్డుకోవాలని సూచించారు. లేకపోతే దేశ చరిత్రలోనే అతిపెద్ద భారీ భూ కుంభకోణంలో రాహుల్ గాంధీ మౌనంగా ఉండటం సరికాదని అన్నారు. రాహుల్ గాంధీ స్పదించకపోతే ఈ స్కాంలో భాగస్వామ్యం ఉందని, కాంగ్రెస్ హైకమాండ్ అనుమతితోనే రూ.5 లక్షల కోట్ల భూకుంభకోణం తెలంగాణలో జరుగుతోందని భావించాల్సి ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ ఈ అంశంలో ఇప్పటికైనా మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ భారీ అవినీతికి అడ్డుకట్ట వేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ తన అవినీతి కోసం తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెడతామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తాము ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తునే ఉంటామని స్పష్టం చేశారు. తాను రాస్తున్న ఈ బహిరంగ లేఖకు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ హై కమాండ్ ఇచ్చే సమాధానం తెలంగాణ ప్రయోజనాలను కాపాడే విధంగా ఉండాలని కోరారు కేటీఆర్.

# నేటి నుంచి పార్లమెంట్

**-మొదటిపేజీ తరువాయి:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19 వరకు జరిగే ఈ సమావేశాల్లో పది బిల్లులను ఆమోదించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం జాబితా చేసింది. మొత్తం 19 రోజులు సాగే ఈ సమావేశాల్లో 15 రోజులు ఉభయసభలు భేటీ కానున్నాయి. సమావేశాలకు ముందు సంప్రదాయంగా నిర్వహించే అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ సమావేశం జరుగనుంది. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగేలా సహకరించాలని కేంద్రం కోరనుంది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కీలకమైన పౌర అణు ఇంధన రంగంలో ప్రయివేటు రంగానికి ఆహ్వానం పలికేందుకు ఉద్దేశించిన 'ఆటమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో సహా పది కీలక బిల్లులు సభ ముందుకు రానున్నాయి. చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 240వ అధికరణ పరిధిలోకి తెచ్చే బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడతామని తొలుత కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే పంజాబ్‌లోని అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), ప్రతిపక్ష కాంగ్రెస్, శిరోమణి అకాలీదళ్ (ఎస్ఏడీ) పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును పార్లమెంట్ ముందుకు తెచ్చే ఆలోచనను ఉపసంహరించుకుంది. ఆ బిల్లును ప్రవేశపెట్టే ఆలోచన ఏదీ లేదని కేంద్ర హొం మంత్రి అమిత్ షానే ప్రకటించాల్సి వచ్చింది.

ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలు

పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పలు అంశాలను లేవనెత్తేందుకు ప్రతిపక్షాలు కసరత్తు చేస్తున్నాయి. ప్రధానంగా దేశవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్), అదానీ అంశం, ఢిల్లీ పొల్యూషన్ వంటి అంశాలను లేవనెత్తే అవకాశాలున్నాయి. అలాగే హర్యానా, మహారాష్ట్ర, కర్నాటకలలో జరిగిన ఓట్ల చోరీ, ఎన్నికల కమిషన్ తీరుపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ప్రతిపక్ష పార్టీలు సిద్ధంగా ఉన్నాయి. రైతుల సమస్య, దేశ భద్రత, ఢిల్లీలోని జరిగిన బాంబు దాడి ఘటనపై కేంద్ర వైఫల్యం, నిరుద్యోగం, ధరల పెరుగుదల తదితర అంశాలపై కూడా ప్రశ్నించేందుకు ప్రతిపక్షాలు యోచిస్తున్నాయి. పార్లమెంట్ ముందుకు తీసుకురానున్న బిల్లులు ఇవే..

పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కీలకమైన బిల్లులలో 'ఆటమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో పాటు సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు (ఎస్ఎంసీ)-2025, జాతీయ రహదారుల (సవరణ) బిల్లు, అర్బిట్రేషన్, కాన్సిలియేషన్ (సవరణ) బిల్లు, ఇన్సూరెన్స్ చట్ట (సవరణ) బిల్లు, ఇన్సాల్వెన్సీ, దివాలా కోడ్ (సవరణ) బిల్లు, కార్పొరేట్ చట్ట (సవరణ) బిల్లు, హైయర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లు-2025, మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (సవరణ) బిల్లు-2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు-2025 ఉన్నాయి. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చట్టం-1992, డిపాజిటరీస్ చట్టం-1996, సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్ (నియంత్రణ) చట్టం-1956లను విలీనం చేసేందుకు 'సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు-2025'ను కేంద్రం తీసుకువస్తోంది. జాతీయ రహదారుల విస్తరణ, పొడిగింపు కోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగంగా, అత్యంత పారదర్శకంగా జరిగేందుకు వీలుగా నేషనల్ హైవేస్ (సవరణ) బిల్లును తెస్తోంది. చేయని తప్పులకు కంపెనీ డైరెక్టర్లు బాధ్యులు అవుతున్నందున అవాంఛనీయ దర్యాప్తు, విచారణల నుంచి రక్షణ కల్పించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆర్బిట్రేషన్, కాన్సిలేయేషన్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టనుంది. దీనిపై సూచనల కోసం కమిటీకి సిఫారసు చేసే అవకాశం ఉంది. కాగా, హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లుతో ఏకీకృత ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకురానుంది. కాగా గతంలో శీతాకాల సమావేశాలు సాధారంగా నవంబర్ మూడో వారంలో మొదలై, క్రిస్మస్ (డిసెంబర్ 25)కు ముందు ముగిసేవి. గతేడాది సైతం నవంబర్ 25న ప్రారంభమై డిసెంబర్ 20న ముగిశాయి.

## లారీని ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు

**-మొదటిపేజీ తరువాయి:** ఆదిలాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నేరేడిగొండ మండలం బోథ్ క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై లారీని ప్రయివేటు ట్రావెల్స్ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందారు.ఈ ఘటనలో మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. కాగా, ప్రయివేటు ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుంచి యూపీలోని గోరఖ్‌పూర్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 60 మంది ప్రయాణికులు ఉన్నారు.

# సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల్లో జాగ్రత్త

**నేరేడుచర్ల: నవంబర్ 30 తెలంగాణ పత్రిక**

సర్పంచ్ అభ్యర్థులు డబ్బు ప్రామాణికంగా ఎన్నికల్లో పోటీ చేయొద్దని మాజీ సర్పంచ్ల సంఘం జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్ హితవు పలికారు. రాజకీయాల మీద ఆసక్తితో, పుట్టిన గ్రామానికి సేవ చేయాలనే ఆలోచన రావడం ఆనందమే అయినా ప్రస్తుత రాజకీయాలు డబ్బు చుట్టూ తిరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేసి అప్పుల పాలు కావద్దని, అతిగా ఊహించుకొని డబ్బును వృధా చేయొద్దని తెలిపారు. అభిమానిస్తున్నామని మన చుట్టూ ఉన్న మనవారే మనకు ఇబ్బందులు కలగ చేస్తారని, అండగా ఉండాల్సిన నాయకులు ప్రజాప్రతినిధులు ఏదో చేస్తారన్న అత్యాశతో ఉండవద్దని, జనం బాధలు తెలిసి జనంలో ఒకడిగా ఉంటూ సాధ్యమైనంత మేర ప్రభుత్వ నిధులతోపాటు , గ్రామాభివృద్ధిని కాంక్షించే వారి సలహా సూచనలతో ముందు కెళ్లాలనుకోవాలి తప్ప అన్ని సజావుగా జరిగిపోతాయనిఅనుకోవడం అత్యాశవుతుందన్నారు. ఇప్పటికీ రాష్ట్రస్థాయిలో ఎంతోమంది సర్పంచులు చేసిన పనులకు బిల్లులు రాక ఆస్తుల అమ్ముకొని వీధిన పడిన పరిస్థితులు గమనించాలన్నారు. ఓటర్లు కూడా నిజాయితీగల అభ్యర్థులను, అందుబాటులో ఉండి సేవ చేసే వారిని ఎన్నుకునేలా నిర్ణయం



తీసుకోవాలని కోరారు.

# సిఐటియు తెలంగాణ రాష్ట్ర 5 వ మహాసభలను జయప్రదం చేయండి

**-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రవీణ్ కుమార్**

**సదాశివపేట నవంబర్ 30 (తెలంగాణ పత్రిక )**

తెలంగాణ సిఐటియు రాష్ట్ర ఐదవ మహాసభలో మెదక్ పట్టణంలో డిసెంబర్ 7,8,9, తేదీలలో మూడు రోజులపాటు జరుగుతున్నాయని ఈ మహాసభల్లో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈరోజు సదాశివపేట సిఐటియు కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా v. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కార్మిక వర్గ సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిఐటియు రాష్ట్ర ఐదవ మహాసభలు జయప్రదం చేయాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు అనుసరిస్తూ కార్మిక చట్టాలను మొత్తం మార్చి 4 లేబర్ %షీసవం%ను అమల్లోకి తెచ్చింది అన్నారు ఇప్పటివరకు ఉన్న కార్మిక హక్కులు మొత్తం కాలరాస్తున్నాయి 8 గంటల పని విధానం స్థానంలో 12 అమలు చేయాలని ప్రయత్నం చేస్తుంది భవిష్యత్తులో కాంట్రాక్ట్ ఎఫ్ టి సి పేరుతో కార్మికులను యజమాన్యం పనిచేయించుకునే విధంగా చట్టాలు మార్చారు అన్నారు. స్కీం వర్కర్లైన అంగన్వాడి ఆశ వర్కర్లకు జీతాలు పెంచాలని వారిని పర్మనెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో పోరాటాలు నిర్వహించేందుకు ఈ మహాసభ కర్తవ్యాలను రూపొందిస్తుంది అన్నారు



డిసెంబర్ 7, 8,9,తేదీల్లో మూడు రోజుల పాటు మెదక్ జిల్లాలోని జరిగే తెలంగాణ రాష్ట్ర సిఐటి 5వ మహాసభలు జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే.శ్రీనివాస్,నీలం మల్లేశం,జీ శ్రీనివాస్, వేణుగోపాల్, రాజు, తదితరులు పాల్గొన్నారు

# బేకర్స్ ఫన్‌లో సందడిగా కేక్ మిక్సింగ్..

**-ఉత్సాహంగా పాల్గొన్న పిల్లలు.. పెద్దలు..**

**-డ్రైఫ్రూట్స్‌ను ప్రత్యేక సిరప్‌తో కలిపిన పిల్లలు..**

**-ప్రీక్రిస్మస్, క్రిస్మస్, కొత్త సంవత్సర వేడుకలకు సిద్ధం**

**రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 30, (తెలంగాణ పత్రిక)**

త్వరలో రాబోతున్న ప్రీ క్రిస్మస్, క్రిస్మస్, కొత్త సంవత్సరాలకు ఇప్పటినుంచే రంగం సిద్ధమవుతోంది. నగరంలోని తెల్లాపూర్‌లో గల బేకర్స్ ఫన్‌లో కేక్ మిక్సింగ్ సందడి మొదలైంది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి దాదాపు 30 మంది వరకు పిల్లలు, పెద్దలు అందరూ ఈ కార్యక్రమానికి వచ్చి ఎంతో ఉత్సాహంగా కేక్ మిక్సింగ్‌లో పాల్గొన్నారు. ఒకప్పుడు పాశ్చాత్య దేశాలకే పరిమితమైన ఈ కేక్ మిక్సింగ్ ఈవెంట్.. ఇటీవలి కాలంలో మన నగరంలోనూ పెద్దపెద్ద హొటళ్లలో నిర్వహిస్తున్నారు. తెల్లాపూర్‌లోని బేకర్స్ ఫన్ యాజమాన్యం ఈసారి





వినూత్నంగా కస్టమర్లతోనే ఈ కేక్ మిక్సింగ్ చేయించారు. జీడిపప్పులు, బాదం పప్పులు, కిస్మిస్‌లు, డ్రైడ్ కివీ.. ఇంకా అనేక రకాల డ్రైఫ్రూట్స్ అన్నింటినీ తీసుకుని, వాటిని బేకర్స్ ఫన్ వారి ప్రత్యేకమైన సిరప్‌తో బాగా కలిపారు. దానికితోడు పలు రకాల రంగులతో ఉండే చెర్రీస్ తీసుకుని.. వాటితో బేకర్స్ ఫన్ లోగోను కూడా రూపొందించారు. ఈ సిరప్‌లో వీటన్నింటినీ దాదాపు నెల రోజుల పాటు నానబెడతారు. తర్వాత



తయారుచేసే రిచ్ ప్లమ్ కేక్‌లో వీటిని కలిపి బేక్ చేస్తారు. అసలు తాము ఈ కొత్త సంవత్సర, క్రిస్మస్ కేకులు ఎలా తయారుచేస్తామన్న విధానాన్ని కస్టమర్లకు కూడా తెలియజేయడం, వారిని కూడా ఈ యాక్టివిటీలో భాగస్వాములను చేయడం కోసమే కేక్ మిక్సింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు కంపెనీ డైరెక్టర్ శ్రీమతి హారిక తెలిపారు. ఈ సందర్భంగా వచ్చిన కస్టమర్లందరితో కొన్ని సరదా కార్యక్రమాలు నిర్వహించి, అందరికీ బహుమతులు కూడా పంచారు..

# ఓటుకు నోటు కాదు, అభివృద్ధికి ఓటు!

**-కవ్వాల్ ప్రజలారా, ఈసారి మీ తీర్పు మారాలి!**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 30 :**

మంచిర్యాల జిల్లా, జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉత్కంఠగా మారాయి. ఈసారి ఎన్నికల బరిలో నిలబడిన అభ్యర్థుల కన్నా, ప్రజా చైతన్యం అభ్యర్థిగా ముందుకు వస్తోంది. గత పాలకుల నిర్లక్ష్యంపై ప్రజల్లో పెరిగిన అసంతృప్తి ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపిస్తోంది. సర్పంచ్, వార్డు మెంబర్ పదవుల కోసం పోటీ చేస్తున్న అభ్యర్థులకు ప్రజలు కొన్ని కీలక ప్రశ్నలు సంధించేందుకు సిద్ధమవుతున్నారు. పాత విధానంలో 'డబ్బు తీసుకొని ఓటు వేయడం' పద్ధతిని విడిచిపెట్టి, గ్రామాభివృద్ధిని కోరుకునే వారికే ఓటు వేయాలని గ్రామంలోని పెద్దలు పిలుపునిస్తున్నారు.

**ఎలక్షన్ల ముందు నాటకాలు:**

ప్రజల ఆస్తుల్లో మీరూ భాగమే! ప్రతి ఎన్నికల్లోనూ కొంతమంది నాయకులు ఇచ్చే హామీలు, గెలిచాక వాటిని మరిచిపోవడం పరిపాటిగా మారింది. ఈసారి కవ్వాల్ ప్రజలు దీనికి చెక్ పెట్టాలని చూస్తున్నారు. మీ హక్కును గుర్తించండి: ప్రభుత్వం మన గ్రామానికి ఏటా ఇస్తున్న లక్షల నిధులు (గ్రాంట్ ఫండ్స్) అభ్యర్థుల సొంత ఆస్తి కాదు. ఆ నిధులలో ప్రతి పైసాపై మీ హక్కు ఉంది. ఆ నిధులు గ్రామాభివృద్ధి కోసమే.

**నిలదీసే ధైర్యం:**

ఓటు అడగడానికి ఇంటికి వచ్చినప్పుడు, ముఖంపై నేరుగా అడగండి: "గతంలో మీరు చేసిన అభివృద్ధి పనులు ఏమిటి? మా నిధులను ఎందుకు మా కోసం ఖర్చు చేయలేదు?"

**మోసాలపై గుణపాఠం:**

ఎన్నికల ముందు చెప్పే 'కల్లబొల్లి మాటలు' వేరు, గెలిచాక వారి 'నిజ స్వరూపం' వేరు. ఈ మోసానికి ప్రజలు బలైపోవాల్సిన అవసరం లేదు. ఇప్పుడు మీ ఓటు హక్కుతో వారికి తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఇదే.

**ముఖ్య గమనిక:**

దొంగ హామీలు, వ్యక్తిగత గొడవలు సృష్టించి, పంచాయతీ నిధులను దోచుకున్న వారికి ఈసారి మీ ఓటుతో బుద్ధి చెప్పి చిత్తుచిత్తుగా ఓడించండి. కవ్వాల్ బిడ్డలకే పట్టం: బయటివారికి నో ఛాన్స్! గ్రామాభివృద్ధి విషయంలో అత్యంత కీలకమైన అంశం: నాయకుడు స్థానికుడా? కాదా? అన్నది.

**మన ఊరు - మన నాయకుడు:**

మన కష్టాలు, మన రోడ్లు, మన నీటి సమస్యలు ఎవరికి బాగా తెలుస్తాయి? కవ్వాల్‌లో పుట్టి పెరిగిన వారికి, మన మధ్య నివసించే వారికే తెలుస్తాయి. ఎక్కడో ఇతర గ్రామాల నుండి వచ్చి, ఇక్కడ దొంగ అడ్రస్‌లతో ఓటరు ఐడీలు సంపాదించి సర్పంచ్ అవుతామంటే ప్రజలు అంగీకరించే పరిస్థితి లేదు. ?నిధుల మళ్లింపు ఆపండి: బయటివారు గెలిస్తే, వారికి ఈ ఊరితో, ప్రజలతో అనుబంధం ఉండదు. గ్రామానికి వచ్చిన నిధులను తమ సొంత అవసరాలకోసం, తమ సొంత ఊరికోసం మళ్లించే ప్రమాదం ఉంది. మన అభివృద్ధిని వారు పట్టించుకోరు.

**పని చేయించుకునే దమ్ము:**

మన ఊరి వ్యక్తిని గెలిపిస్తే, పని చేయకపోతే నేరుగా వెళ్లి నిలదీయవచ్చు. వేరే ఊరి వ్యక్తిని ఎక్కడ అడగాలి? అతని ఆధారాలు కూడా ఇక్కడ పక్కాగా లేనప్పుడు, బాధ్యత ఎవరు తీసుకుంటారు? మన ఊరి ప్రజలను, మనకు నమ్మకమైన వ్యక్తిని, మన కవ్వాల్ అభివృద్ధికి పాటుపడే నిజమైన బిడ్డను





గెలిపించండి!

**ఇందిరమ్మ ఇళ్ల పేరుతో మోసాలు:**

అప్రమత్తంగా ఉండండి! పేద ప్రజలకు ఇళ్లు కట్టించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని కూడా కొందరు నాయకులు తమ స్వార్థ ప్రయోజనాలకు వాడుకుంటున్నారు.

**డబ్బు ఇవ్వకండి:**

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు పొందడానికి మీరు ఎవరికీ లంచం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఇది ప్రభుత్వం పేదలకు ఉచితంగా ఇస్తున్న సౌకర్యం. భయపడకండి: ఎవరైనా మిమ్మల్ని డబ్బు అడగడానికి లేదా బెదిరించడానికి ప్రయత్నిస్తే, వెంటనే పై అధికారులకు సమాచారం ఇవ్వండి.

**విలేకరులు ఆరా తీస్తున్నారు:**

ఈ ఇళ్ల విషయంలో జరిగిన అన్యాయాలపైన, మోసాలపైన మేం (పత్రికా విలేకరులు) ఆరా తీస్తున్నాం. ప్రజల దగ్గర డబ్బు తీసుకున్నట్లు ఆధారాలు లభిస్తే, ఆ నాయకులను శిక్షించేందుకు అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. మీ ఓటు, మీ భవిష్యత్తు! మోసపోకండి! కవ్వాల్ గ్రామ ప్రజలారా, ఆలోచించి ఓటు వేయండి!

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

### అజయ్ రెడ్డి యార

**జయ శంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రతినిధి తెలంగాణ పత్రిక (నవంబర్, 30)**



కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను దృష్టి లో ఉంచుకుని భూపాలపల్లి నియోజకవర్గం లో మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల్లోని మొగుళ్ళపల్లి, ఘనపూర్ - ములుగు, గోరి కొత్తపల్లి మరియు రేగొండ మండలాల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న సర్పంచ్ మరియు వార్డు మెంబర్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు అజయ్ రెడ్డి గారు సూచన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది. రైతులకు అందిస్తున్న రైతు భరోసా, రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్న బియ్యం, విద్యార్థులకు అల్పాహారం మరియు మధ్యాహ్న భోజనం, రైతు రుణ మాఫీ, ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత కరెంటు, నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ళు, సన్న వడ్లకు 500 బోనస్ మరియు మహిలకు ఇస్తున్న వడ్డీ లేని రుణాలు మాత్రమే కాకుండా భవిష్యత్తు లో ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు, అభివ్రుద్ధి పనులు చేయడానికి సహకరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించాలి అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్ లో చేరిన బిజెపి మండల అధ్యక్షుడు, ఉప సర్పంచ్

**జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక, (నవంబర్, 30)**



భూపాలపల్లి మండలం, ఆముదాలపల్లి గ్రామ వాస్తవ్యులు, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఇచ్చంతల విష్ణు మరియు గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఇచ్చంతల స్వప్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీ వీడి బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి వారికీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్య క్రమం లొ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగ తెగిపడి పాడి గేదే రెండు పందులు మృతి





**గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 30**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో విద్యుత్ తీగ పోవడంతో గంధ్యడపు శంకర్ కు చెందిన పాడి గేదె మృతి చెందింది దాని విలువ సుమారు 70 వేల పైచిలుకు ఉంటుందని బాధితుడు తెలిపగా కుర్ర సాయిలుకు చెందిన రెండు పందులు మృతి చెందాయి వాటి విలువ సుమారు 20 వేల పైచిలుకు ఉంటుందని బాధితుడు తెలిపారు వీరిద్దరూ బాధితులు తమను ఆదుకోవాలని విద్యుత్ అధికారులను కోరుతున్నారు

## కొండగట్టు అగ్ని ప్రమాదం ఘటనలో ప్రమాదానికి గురైన వారికి ప్రభుత్వం తరపున సహాయం అందజేస్తాం

**- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.**

**జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) నవంబర్ 30**





జగిత్యాల జిల్లా,కొండగట్టులో శనివారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సుమారుగా 20 దుకాణాలు అగ్నికి ఆహుతయ్యాయి.అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం వెంటనే అగ్ని ప్రమాద స్థలానికి చేరుకుని, కారణాలను పరిశీలించారు. ప్రమాదం జరిగిన వెంటనే, అగ్నిమాపక, పోలీస్ సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని, అత్యవసర సేవలు చేపట్టారు.బాధితులను తాత్కాలికంగా స్థానిక పాఠశాలకు తరలించారు.వారికి ఆహారం, వస్త్రాలు, ఇతర సహాయాలు అందించారు.జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రమాదానికి గురైన వారికి ప్రభుత్వం తరపున సహాయం అందజేస్తామని, బాధితులకు నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపుతామని తెలిపారు.అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.ఈ ప్రమాదం లో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు.

# గౌడ సంఘం యూత్ అధ్యక్షుడిగా పంజాల సతీష్ ఎన్నిక

ఇల్లంతకుంట నవంబర్ 30 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి ఆవరణలో జరిగిన గౌడ సంఘం యూత్ సమావేశంలో కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పంజాల సతీష్ ను గౌడ సంఘం యూత్ అధ్యక్షుడిగా, ముత్యం ప్రశాంత్ ను ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం అభివృద్ధి, యువత ఐక్యత, సామాజిక సేవ కార్యక్రమాలకు తాము కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు పంజాల సతీష్ తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘ పెద్దలు, యువత, పాల్గొన్నారు.

## మొట్లపల్లి గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఆదరించండి.

– కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నరహరి బక్కిరెడ్డి..





జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక, (నవంబర్ 30):

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం మొట్ల పల్లి గ్రామానికి చెందిన నరహరి బక్కిరెడ్డి. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. ఆశీస్సులతో శు క్రవారం రోజున సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా అయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఆయన వివరించారు. మరియు గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులతో మొట్ల పల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని గ్రామ ప్రజలు ఆయనను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన విలేకరులకు తెలిపారు.

# నిజాంసాగర్ నామినేషన్ కేంద్రాల్లో డీఎస్పీ పర్యవేక్షణ

జుక్కల్ ఆర్సి నవంబర్ 30 (తెలంగాణ పత్రిక)



నిజాంసాగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని మొహమ్మద్‌నగర్, బంజేపల్లి, మాగి ఎలెక్షన్ నామినేషన్ కేంద్రాలను బాన్సువాడ డీఎస్పీ విట్టల్ రెడ్డి, బాన్సువాడ రూరల్ సీఐ తిరపయ్య సందర్శించారు. నామినేషన్ కేంద్రాల్లో బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, విధుల్లో ఉన్న సిబ్బందికి అవసరమైన సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, నామినేషన్ వేయడానికి అభ్యర్థితో పాటు కేవలం ఇద్దరు మద్దతుదారులకే కేంద్రంలోకి ప్రవేశానుమతి ఉంటుందని తెలిపారు. ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలంటే తప్పనిసరిగా ముందస్తు అనుమతి సంబంధిత అధికారుల నుండి తీసుకోవాలని, నియమాలు ఉల్లంఘించిన పక్షంలో కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.

# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు

(తెలంగాణ పత్రిక నవంబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



చింతకాని: సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని చింతకాని ఎస్ఐ వీరేందర్ హెచ్చరించారు.స్థానిక సంస్థల ఎన్నికలపై శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నటలు చెప్పారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దన్నారు.

# పర్లపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారిస్తా..వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా

-పర్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గాజుల మల్లయ్య గౌడ్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక, (నవంబర్, 30)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పర్లపల్లి గ్రామ ప్రజలు దీవించి..ఆశీర్వదించి తనను సర్పంచ్ గా గెలిపిస్తే నిరంతరం ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని పర్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గాజుల మల్లయ్య గౌడ్ తెలిపారు. శనివారం నామినేషన్ వేసిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామ పెద్దలు తనను దీవించి..ఆశీర్వదించి సర్పంచ్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ముందుగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి..వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ..గ్రామంలో ఎవరికి ఏ సమస్య వచ్చిన..తన సమస్యగా భావించి పరిష్కరిస్తానన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులతో గ్రామానికి ఎక్కువ మొత్తంలో నిధులను తీసుకువచ్చి గ్రామాన్ని సుందరీ కరణ చేస్తానన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించి..సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా తాను బాధ్యత తీసుకుంటానన్నారు.

# పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం కలసి రావాలి

-గ్రామ ప్రధాన సమస్యలపై పలు తీర్మానాలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 30



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సిరిపురం రవి ఆదేశాల మేరకు ప్రధాన కార్యదర్శి శ్రీగాద గణేష్ ఆధ్వర్యంలో ఈసమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలనీ కోరారు అనంతరం గ్రామ అభివృద్ధి కోసం పలు తీర్మానాలు చేశారు అందులో భాగంగా మొదటగా గంభీరావుపేట లింగన్నపేట మధ్యలో గల హై లెవెల్ బ్రిడ్జి త్వరగా పూర్తి చేయాలని రెండవది గ్రామ నడిబొడ్డున గల పాత గ్రామపంచాయతీ అడుగు స్థలంలో కొత్త మార్కెట్ షెడ్ నిర్మించాలని మూడవది గత గ్రామపంచాయతీ పాలకవర్గం 272 డబుల్ బెడ్ రూమ్ లను అర్హులను ఎంపిక చేసిన విషయంలో దాదాపు సగభాగం పైగా అనర్హులకు ఇచ్చారని అట్టి డబుల్ బెడ్ రూమ్ లను ప్రభుత్వ పరిధిలో అర్హులకు చెందే విధంగా రీసర్వే చేసి నిజమైన వారికి అందించాలి పై తెలిపిన పలు తీర్మానాలపై జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందిస్తామని తెలిపారు గ్రామ అభివృద్ధి రాజకీయాలకు అతీతంగా అన్ని కుల సంఘాలు భాగస్వాములు అవుతూ మన గ్రామ అభివృద్ధి సాధన కోసం కృషి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముఖ్యంగా యువకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీగాద గణేష్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్ కోశాధికారి రాగిశెట్టి నారాయణ కార్యవర్గ సభ్యులు జెల్ల భూదయ్య శ్రీనివాస్ కృష్ణ పార్థసారథి తోపాటు గ్రామ పెద్దలు ప్రముఖులు స్థానిక ప్రజలు తదితరలు పాల్గొన్నారు

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి అడ్లూరి

-పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాజీ మంత్రి జీవన్ రెడ్డి.

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) నవంబర్ 30



జగిత్యాల జిల్లా కొండగట్టులో భారీ అగ్నిప్రమాదంలో బొమ్మల దుకాణాలు పూర్తిగా దగ్ధం కావడంతో దగ్ధమైన దుకాణాలను సందర్శించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మాజీ మంత్రిజీవన్ రెడ్డి,స్థానిక శాసన సభ్యులు మేడిపల్లి సత్యం.దుకాణాల యజమానులతో,వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం తరపున సహాయం అందే విదంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి వడ్డీలేని రుణాలు తక్షణమే అందించి వారి వ్యాపారాలు పునరుద్ధరణ చేసుకునే విదంగా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించారు. జీవన్ రెడ్డి ప్రతిపాదన మేరకు రాష్ట్ర మంత్రి అడ్లూరి సంఘటన స్థలం నుండి కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి తక్షణమే మహిళ సంఘాల నుండి వడ్డీలేని రుణాలు అందించాలని సూచించారు. మహిళ సంఘంలో సభ్యత్వం లేకుంటే నూతన సభ్యత్వం ఏర్పాటు చేసి సహాయం అందిస్తాం అని మంత్రి లక్ష్మణ్ తెలిపారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా బాధిత కుటుంబాలను ఆదుకుంటామని మంత్రి లక్ష్మణ్ కుమార్,మాజీ మంత్రి జీవన్ రెడ్డి,శాసన సభ్యులు సత్యం తెలిపారు.

# జుక్కల్ కాంగ్రెస్‌కు ఊపు - ఎమ్మెల్యే సమక్షంలో భారీ చేరికలు





జుక్కల్ ఆర్సి నవంబర్ 30 (తెలంగాణ పత్రిక)

స్థానిక ఎన్నికల వేళ జుక్కల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఊపు పెరిగింది. ఆదివారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. జుక్కల్ మండలంలోని లాడేగావ్ గ్రామ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌కు చెందిన పోలకంవార్ విట్టల్, శెట్టివార్ హన్మండ్లు, మారుతి సహా పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ కండువా దాల్చారు. ఈ సందర్భంగా పోలకంవార్ విట్టల్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు చేస్తున్న అభివృద్ధి పనులు, ప్రజలతో తీసుకుంటున్న దగ్గరితనం మమ్మల్ని ఆకట్టుకుంది. అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు నిర్ణయించుకున్నాం అని తెలిపారు. అలాగే పెద్దగుల్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, మహిళలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# లయోలా పాఠశాల లో ఘనంగా నిర్వహించిన గ్రాండ్ పేరెంట్స్ డే

తెలంగాణ దినపత్రిక : నవంబర్ 30.బోధన్ పట్టణం :



బోధన్ పట్టణంలోని లయోలా పాఠశాల నందు గ్రాండ్ పేరెంట్స్ డే కార్యక్రమం ఘనంగా సంబరంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థుల యొక్క నాయనమ్మ, అమ్మమ్మ తాతయ్యలతో పాఠశాల ప్రాంగణం మొత్తం సందడితో సంతరించింది. విద్యార్థులు ఆనందాన్ని ఉత్సవాన్ని వ్యక్తపరుస్తూ పాఠశాల ఆవరణలోని విద్యార్థులు చిన్నారుల సాంస్కృతిక కళ కార్యక్రమాలు కనులకు ఆకట్టుకున్నాయి. ఈ వేడుక సంద్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతు.నేటి రోజుల్లో కనుమరుగవుతున్న బంధాలను దృఢంగా పర్చుకునేలా గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకను పాఠశాలలోని నిర్వహించినట్టు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు గ్రాండ్ పేరెంట్స్ ను గౌరవంగా మాట్లాడడం , క్రమశిక్షణ, విద్యా పట్ల ఆసక్తి, సాటి మనుషులకు సహాయం చేయడం విజ్ఞాన శాస్త్రంలో నైపుణ్యత పెంపొదించడం తమ పాఠశాల విద్యార్థులకు, విద్యాబుద్ధులు వంటివి నేర్పించడమే.పాఠశాల ఉపాధ్యాయుల ప్రథమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థినీలు, గ్రాండ్ ఫాదర్ మదర్స్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట 'యంగ్ లీడర్' లక్ష్యం.. 'రేవంత్ రెడ్డి' స్ఫూర్తితో గ్రామాభివృద్ధి!

-యువ నాయకుడు ప్రశాంత్ యాదవ్:

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 30:జన్నారం, కొత్తపేట:



కొత్తపేట గ్రామ పంచాయతీ ఎన్నికల బరిలో యువ నాయకత్వం హాట్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని, యువకుడు తొట్ల ప్రశాంత్ యాదవ్ సర్పంచ్ అభ్యర్థిగా తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి సిద్ధమయ్యారు. కేవలం అభివృద్ధి మంత్రంతోనే ప్రజల ముందుకు వచ్చిన ప్రశాంత్ యాదవ్, తన విజయం కొత్తపేట గ్రామ ముఖచిత్రాన్ని మారుస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్ఫూర్తితో ప్రచారం ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తాను వీరాభిమానినని ప్రకటించిన ప్రశాంత్ యాదవ్, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కొత్తపేటలో 'మా ఇల్లు, మా ప్రభుత్వం' అనే స్ఫూర్తితో నెరవేరుస్తానని హామీ ఇస్తున్నారు. ప్రశాంత్ యాదవ్ మాటల్లోనే: "మీరు నన్ను గెలిపిస్తే, పేదవారికి ఇండ్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరువ చేస్తాను. గత పాలన కంటే మా ప్రభుత్వం కొత్తపేటలో మెరుగైన అభివృద్ధిని చేసి చూపిస్తుంది. గ్రామాభివృద్ధి కోసం, మీ కష్టాలు తీర్చేందుకు నన్ను మీ అమూల్యమైన ఓటుతో ఆశీర్వదించాలని కోరుతున్నాను." యువ నాయకుడి ప్రధాన అభివృద్ధి లక్ష్యాలు ప్రశాంత్ యాదవ్ తమ ప్రచారంలో ప్రధానంగా ఈ క్రింది హామీలను ప్రజల ముందు ఉంచారు: పేదలకు గృహ నిర్మాణం: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ద్వారా ఇళ్లను సత్వరం మంజూరు చేయించడం. సంక్షేమ పథకాలు: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఆరు గ్యారెంటీలు' సహా అన్ని సంక్షేమ కార్యక్రమాలను నిష్పక్షపాతంగా ప్రతి లబ్ధిదారుడికి అందించేలా చూడడం. మౌలిక వసతుల కల్పన: మెరుగైన రోడ్లు, పరిశుభ్రమైన తాగునీరు, ఆదర్శవంతమైన పారిశుద్ధ్య వ్యవస్థను ఏర్పాటు చేయడం. కొత్తపేట ఓటరు నాడి ఎటువైపు? కొత్తపేట ఎన్నికల్లో యువ నాయకుడు ప్రశాంత్ యాదవ్ తన యువతరం ఆశయాలతో, కాంగ్రెస్ పార్టీ బలంతో ఏ మేరకు విజయం సాధిస్తారనేది చర్చనీయాంశంగా మారింది. గ్రామ ప్రజలు ఆయనపై ఉంచే విశ్వాసం, అభివృద్ధి కాంక్ష... ఈ రెండింటిపైనే కొత్తపేట గ్రామ భవిష్యత్తు ఆధారపడి ఉంది.వార్తా విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, రాజకీయాల్లో చురుకైన యువ నాయకత్వానికి ఈసారి కొత్తపేట ఓటర్లు పట్టం కడతారా, లేక అనుభజ్ఞులను ఎన్నుకుంటారా అనేది ఆసక్తికరంగా మారింది. ఎన్నికల ఫలితాల కోసం అందరూ ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

# మర్రిగూడ సర్పంచ్ పోరు:

# థర్డ్ వార్డు మెరుపు.. జాడి లావణ్య విజయంపై సర్వత్రా ఉత్కంఠ!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 30:** జన్నారం మండలం, మర్రిగూడ గ్రామ పంచాయతీ ఎన్నికల బరిలో జాడి లావణ్య పేరు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. కేవలం ఏడాది క్రితం థర్డ్ వార్డు మెంబర్‌గా గెలిచిన లావణ్య, ఈసారి ఏకంగా సర్పంచ్ పీఠంపై కన్నేసి, యువ నాయకత్వానికి ప్రతీకగా నిలుస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందన చూస్తుంటే, ఆమె విజయంపై గ్రామస్తుల్లోనే కాకుండా, చుట్టుపక్కల మండలాల్లోనూ ఆసక్తికర చర్చ జరుగుతోంది.

**ఎదురులేని ప్రయాణం: వార్డు మెంబర్ నుంచి సర్పంచ్ బరిలోకి...**

గత ఏడాది పంచాయతీ ఎన్నికల్లో మూడో వార్డు మెంబర్‌గా గెలుపొందిన జాడి లావణ్య... కేవలం తన వార్డుకే పరిమితం కాకుండా, తన పరిధిని దాటి గ్రామాభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిస్వార్థంగా శ్రమించారు. చిన్న పనుల నుంచి ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించే వరకు ఆమె చూపిన చొరవ, నిజాయితీతో కూడిన ఆమె చిత్తశుద్ధి ఆమెను నేడు మర్రిగూడ సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టింది."గత ఏడాది మర్రిగూడ ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాను. ఈసారి ఆ నమ్మకాన్ని రెట్టింపు చేసి, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తాను. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చూస్తాను. నా గెలుపు మర్రిగూడ స్వర్ణాంధ్ర అభివృద్ధికి నాంది పలుకుతుంది," అని సర్పంచ్ అభ్యర్థి జాడి లావణ్య గళమెత్తి ధీమా వ్యక్తం చేశారు.

**కీలక అంశాలు:**

యువ నాయకత్వం: అతి చిన్న వయసులోనే కీలక పదవికి పోటీ పడుతూ, యువతలో స్ఫూర్తి నింపుతున్నారు.

అపూర్వ ప్రజాదరణ: వార్డు మెంబర్‌గా చేసిన సేవలు, మహిళగా, యువతిగా ఆమెకు ప్రజల్లో ప్రత్యేక ఆదరణను తీసుకొచ్చాయి.

సవాల్: ఆమె చేస్తున్న ఈ 'వార్డు మెంబర్ టు సర్పంచ్' ప్రయాణం.. మర్రిగూడ రాజకీయాలపై ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తుందో చూడాలి.



మర్రిగూడ ప్రజలు ఈ నిస్వార్థ సేవా తత్పరురాలైన యువ నాయకత్వానికి పట్టం కడతారా, లేక అనుభవానికే ప్రాధాన్యత ఇస్తారా అనేది ఎన్నికల ఫలితం ద్వారా తెలుస్తుంది. జాడి లావణ్య దూకుడుకు ఫలితం దక్కుతుందో లేదో తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడక తప్పదు.

# యూనివర్సిటీ ఏర్పాటుతో జిల్లా ప్రజలకు మేలు జరగనుంది- ఎమ్మెల్యే జారె

**అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 30, తెలంగాణ పత్రిక.** డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు త్వరలో రానున్న సందర్భంగా జిల్లా స్థాయిలో జరిగే అన్ని ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించబడింది ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి. పాటిల్ , జిల్లా ఎస్పీ రోహిత్ రాజు , ఐటీడీఏ పీవో బి. రాహుల్ పలువురు అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు ఈ రివ్యూ మీటింగ్‌లో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా తీసుకోవలసిన ఏర్పాట్లు భద్రతా చర్యలు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పని చేయాలన్న అంశాలపై అధికారులతో చర్చించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గంతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి ఎంతో ఉపయోగం కానుందన్నారు ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి ప్రతి శాఖ పరిపూర్ణ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రజల భాగస్వామ్యం ఎక్కువగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు జిల్లా ప్రజలందరికీ అభివృద్ధి విద్యా ఉపాధి అవకాశాల పెంపుకు దోహదపడే ఈ యూనివర్సిటీ వల్ల కొత్తగూడెం మరింత అభివృద్ధి చెందనుందని పేర్కొన్నారు..



# దొంగే దొంగ అన్నట్టు ఉంది బిఆర్ఎస్ పార్టీ నాయకుల పరిస్థితి

- పదేండ్లు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోఉండి తెలంగాణ ప్రజల సొమ్మును దోచుకున్నారు
- రాష్ట్రంలో ఇసుక మాఫియా చేసింది బిఆర్ఎస్ పార్టీ
- కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ప్రజలే బిఆర్ఎస్ నాయకులను తరిమి కొడతారు
- తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి

**హుజురాబాద్ నవంబర్ 30 (తెలంగాణ పత్రిక)** జమ్మికుంట మండల పరిధిలోని తనుగుల శంబునిపల్లి చెక్ డాం కుంగిపోవడం పై బి ఆర్ ఎస్ నాయకులు నూటికి వచ్చినట్లు మాట్లాడుతూ దొంగతనం చేసిన వాడే దొంగ దొంగ అని అరిసిన విధంగా బిఆర్ఎస్ మాజీ మంత్రులు స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతున్నారని తెలంగాణ పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం రోజున తన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇసుక మాఫియాను మొదలు పెట్టిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్మాణ లోపంతో కుంగిపోయిన చెక్ డ్యామ్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే బాంబులతో కూల్చేశారు అని మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న హయాంలోనే చెక్ డాం నిర్మాణం జరిగిందని కమిషన్లకు కక్కుర్తి పడి నాణ్యత పాటించకుండా మానేరు వాగుపై చెక్ డాం నుండి నిర్మించి నేడు కాంగ్రెస్ పార్టీ వాళ్ళనే కూలిందని దొంగ మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని రైతులకు సాగునీరు కరెంటు ఉచితంగా అందించాలనే సంకల్పంతో ఉచిత కరెంటు తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని అన్నారు. కాంగ్రెస్ ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు కానీ నేడు కానీ ఈనాడు ఇసుక అమ్ముకున్న దాఖలు లేవని గుర్తు చేశారు. వావిలాల జమ్మికుంట రోడ్డు ధ్వంసం కావడానికి అనేకమంది అమాయకమైన ప్రజలు చనిపోవడానికి ఇసుక మాఫియా అనే కారణమని ఆ ఇసుక మాఫియాను నడిపించింది బిఆర్ఎస్ ప్రభుత్వం అన్న



సంగతి ప్రజలందరికీ తెలుసాని ఏదేవా చేశారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో వారు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి బాంబులు పెట్టి పిలిచారని పేల్చారని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. గతంలో మానేరు వాగు పైన కొండపాక విల్లాసాగర్ గ్రామాలలో నిర్మించిన చెక్ డ్యాములు కూలిపోయాయని గుర్తు చేశారు. చెక్ డాం నిర్మాణం లోపం వలన కూలి పోయిందని చెక్ డ్యామ్లను నాసిరకంగా నిర్మించి ప్రజాధరాన్ని దుర్వినియోగం చేసిన వారిని వారు ఎంతటి వారైనా కాంగ్రెస్ పార్టీ సహించబోదని వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పత్తి కృష్ణారెడ్డి తెలిపారు.

# పటాన్చెరులో ఘనంగా ముగిసిన రాష్ట్రస్థాయి కోకో క్రీడలు..

- విజేతలకు బహుమతులు ఎమ్మెల్యే జిఎంఆర్
- రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు వేదికగా పటాన్చెరు

**పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 30 తెలంగాణ పత్రిక** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం వేదికగా గత మూడు రోజులుగా జరుగుతున్న 44వ తెలంగాణ రాష్ట్ర అంతర్ జిల్లా అండర్ 14 బాలుర బాలికల కోకో క్రీడా పోటీలు ఆదివారం ఘనంగా ముగిసాయి. ముగింపు వేడుకలకు పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. పటాన్చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు వేదికగా పటాన్చెరు నిలవబోతోందని తెలిపారు. అనంతరం అండర్ 14 బాలుర విభాగంలో ఆదిలాబాద్ జిల్లా జట్టు ప్రథమ స్థానంలో, రంగారెడ్డి జిల్లా జట్టు రెండవ స్థానంలో, హైదరాబాద్ జట్టు మూడో స్థానంలో నిలిచాయి అండర్ 14 బాలికల విభాగంలో ఆదిలాబాద్ ప్రథమ స్థానంలో మహబూబ్నగర్ రెండవ స్థానంలో, నల్లగొండ మూడవ స్థానంలో



నిలిచాయి. క్రీడాకారుల కోసం ఎమ్మెల్యే జీఎంఆర్ సొంత నిధులతో ఉచిత వసతి, భోజనం, బహుమతులు అందజేశారు.

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి డిమాండ్

**పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 30 తెలంగాణ పత్రిక** రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులు, ఉపాధ్యాయులను అరిగోస పెడుతోందని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి విమర్శించారు. జిన్నారం మండలం మాదారం గ్రామంలో పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్ ఉద్యోగ విరమణ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సైంటిస్టులు, డాక్టర్లు, పోలీసులు ఎవరైనా తయారయ్యేందుకు బాట వేసేది గురువులేనని గుర్తు చేసిన ఎమ్మెల్సీ, ఇతర ఉద్యోగులతో పోలిస్తే ఉపాధ్యాయులకు గౌరవం, గుర్తింపు ఎక్కువగా ఉంటుందని అన్నారు. 30 ఏళ్ల పాటు ప్రజలకు సేవ చేసిన ఉద్యోగులు, టీచర్లకు ప్రభుత్వం వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని డిమాండ్ చేశారు. విశ్రాంత ఉద్యోగుల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని సూచించిన ఆయన, రిటైర్మెంట్ తర్వాత కుటుంబంతో ఆనందంగా గడపాల్సిన సమయంలో, తమ హక్కుల కోసం ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టుల చుట్టూ తిరగాల్సిన



పరిస్థితి దురదృష్టకరమన్నారు.

# గొర్గల్ గ్రామపంచాయతీ సర్పంచ్ పోటీకి బీఆర్ఎస్ అభ్యర్థి పట్లోళ్ల లక్ష్మి నామినేషన్

**జుక్కల్ ఆర్సి నవంబర్ 30 (తెలంగాణ పత్రిక)** నిజాంసాగర్ మండలంలోని గొర్గల్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న పట్లోళ్ల లక్ష్మి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ వేయడానికి ఆమెతో పాటు బీఆర్ఎస్ స్థానిక నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు హాజరై తమ మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ పట్లోళ్ల లక్ష్మి, గ్రామాభివృద్ధి, మహిళా సంక్షేమం, తాగునీటి సమస్యలు, రహదారి అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల ఆశీస్సులతో విజయం సాధించి, గొర్గల్ ముందంజలో ఉండేలా కృషి చేస్తానని తెలిపారు.



# మాజీ ఎమ్మెల్యే మెచ్చా ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ లో చేరిన 30కుటుంబాలు

-స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎగిరేది బి ఆర్ ఎస్ జెండా - మెచ్చ

**అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 30, తెలంగాణ పత్రిక.** అశ్వరావుపేట నియోజకవర్గం, అనంతారం గ్రామం లో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 30కుటుంబాలు బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు..ఈ సందర్భంగా మెచ్చా వారందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాటలకే పరిమితమైందని.ప్రజల సంక్షేమాన్ని మరియు అభివృద్దినీ గాలికి వదిలేశారని.కాంగ్రెస్ వల్ల ఒరిగేది ఏం లేదని. స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల్లో బి ఆర్ ఎస్ గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు జుజ్జూరి వెంకన్నబాబు,మాజీ జడ్పిటిసి సున్నం నాగమణి మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 30 తెలంగాణ పత్రిక** పటాన్చెరు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిస్టరీ విభాగంలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పదవులకు సంబంధిత సబ్జెక్టులో PG మరియు NET/SET/Ph.D అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు డిసెంబర్ 1, 2025 (సోమవారం) సాయంత్రం 5 గంటలలోపు కళాశాల కార్యాలయంలో సమర్పించాలి. ఇంటర్వ్యూలు డిసెంబర్ 2, 2025 (మంగళవారం) నాడు తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సంగారెడ్డిలో నిర్వహించబడతాయని తెలిపారు. అభ్యర్థులు అసలు ధ్రువపత్రాలతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు.

# వెల్దుర్తి నుండి మెదక్ రోడ్డు బాగు చేయకుంటే గ్రామపంచాయతీ ఎన్నికలను బహిష్కరిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించిన నాలుగు గ్రామాల ప్రజలు

-కలాన్ శెట్టిపల్లి గ్రామంలో ఆందోళన చేపట్టిన ప్రజలు



**వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,30 (తెలంగాణ పత్రిక):** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం వెల్దుర్తి నుండి మెదక్ గల రోడ్డును బాగు చేయకుంటే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని మండలంలోని రామయపల్లి, బండ పోసానిపల్లి, ఎదులపల్లి, కలాన్ శెట్టిపల్లి గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం కాలాను శెట్టిపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డుకు అడ్డంగా బైఠాయించి ధర్నా నిర్వహించారు. జిల్లా కేంద్రానికి, మండల కేంద్రానికి దగ్గర్లో ఉన్న తమ గ్రామాల రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో తమ గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని ప్రజలు పాలకుల తీరుపై మండిపడ్డారు. ఇప్పటికే రోడ్డు పూర్తిగా గుంతలు పడి ప్రమాదకరంగా మారడంతో ఈ రోడ్డు గుండా ప్రయాణించి ఎద్దుల పల్లి గ్రామానికి చెందిన రవి, బండ పోసాని పల్లి గ్రామానికి చెందిన పిరయ్య, రామయపల్లికి చెందిన పుష్పమ్మ, కలాను శెట్టిపల్లి చెందిన వీరయ్యలు ద్విచక్ర వాహనాలు పైనుండి పడి మృతి చెంది కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డు దుస్థితి అధ్వానంగా ఉండటంతో గ్రామానికి వైద్య సేవల నిమిత్తం వచ్చే అంబులెన్సు రావడం లేదని అలాగే ప్రభుత్వ పాఠశాలకు విద్యా బోధన చేసే ఉపాధ్యాయులు పలు రంగాల్లో సేవలు చేసే ఉద్యోగులు సైతం గ్రామాలకు రావడానికి ఇబ్బందులు పడుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. చివరకు తమ గ్రామాల రోడ్ల పరిస్థితి చూసి పిల్లలను కూడా ఇవ్వడం లేదని ఆయా గ్రామ పెద్దలు, యువకులు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మెదక్ వెల్దుర్తి రహదారిని విస్తరణ చేసి తమ ప్రధాన సమస్యను తీర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 30 ( తెలంగాణ పత్రిక)

కలెక్టరేట్లో సోమవారం నాడు (01.12.2925) నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు. పంచాయతీ ఎన్నికలు మాడల్ కోడ్ అమలులో ఉన్నందున అధికారులంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



బోయినపల్లి, నవంబర్ 30, తెలంగాణ పత్రిక

గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్ ఆదివారం పరిశీలించారు. బోయినపల్లి మండలంలోని కొదురుపాక, బోయినపల్లి, కోరెం, స్తంభం పల్లి లోని ఆర్ఓ కేంద్రాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిద్ధంగా ఉంచిన నామినేషన్ పత్రాలు, హెల్ప్ డెస్క్ పరిశీలించి, సూచనలు చేశారు.

## పెబ్బేరు వేణుగోపాలస్వామి ఆలయంలో గీతా జయంతి ఉత్సవాలకు భవ్య ఏర్పాట్లు



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా నవంబర్ 30 పెబ్బేరు:

గీతా జయంతి ఉత్సవాలకు పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలోనీ శ్రీశ్రీ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం ముస్తాబయింది. గీతా జయంతి ఉత్సవాల ను శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ భూమి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గీతా జయంతి సందర్భంగా సోమవారం ఆలయాలంలో ఉదయం 6గంటలకు నుండి వేణుగోపాల స్వామి వారికి అభిషేకాలు పూజా కార్యక్రమాలు. 7 గంటల గీతా పారాయణం. పట్టణంలోని 8 గంటలకు బ్రహ్మంగారి ఆలయం నుంచి వేణుగోపాలస్వామి ఆలయం వరకు వేణుగోపాలస్వామి, నారాయణ స్వామి ప్రతిమలతో భాజా భజంత్రీలతో భజనలు చేస్తు ఊరేగింపు కార్యక్రమం జరుగును. ఉదయం 10 గంటలకు ఆలయంలో హెూమం. 12 గంటలకు ప్రముఖులచే ప్రవచనాలు స్వామివారి దర్శనాలు ఉండును అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం మహిళా బృందాలచే కోలాట కార్యక్రమాలు అనంతరం భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గీతా జయంతి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేణుగోపాలస్వామి కృపకు పాత్రులు కావాలని కమిటి సభ్యులు కోరారు.

# ఆమీన్పూర్ రాఘవేంద్ర కాలనీలో కల్ట్ ఫిట్‌నెస్ జిమ్ ప్రారంభం

పటాన్‌చేరు నియోజకవర్గం నవంబర్ 30 తెలంగాణ పత్రిక

పటాన్‌చేరు నియోజకవర్గంలోని ఆమీన్పూర్ మున్సిపాలిటీ రాఘవేంద్ర కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కల్ట్ ఫిట్‌నెస్ జిమ్ ను ఈ రోజు మాజీ మంత్రి హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కోత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ-ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, పటాన్‌చేరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ "నూతన తరానికి ఆరోగ్యమే మహాభాగ్యం. యువత ఆరోగ్య పరిరక్షణ కోసం ఆధునిక ఫిట్‌నెస్ సదుపాయాలు అత్యంత కీలకం" అని పేర్కొన్నారు. పటాన్‌చేరు పరిధిలో ఇలాంటి హెల్త్ , ఫిట్‌నెస్ సెంటర్లు పెరుగుతున్నందుకు



సంతోషం వ్యక్తం చేశారు. యువతలో ఫిట్‌నెస్ పై ఆసక్తి పెరగడం అభినందనీయం అని, ముందునాళ్లలో ప్రజల ఆరోగ్య భద్రత, క్రీడా సదుపాయాల విస్తరణకు ప్రత్యేక దృష్టి పెడతామని



వారు హామీ ఇచ్చారు. శారీరక, మానసిక దృఢత కోసం ఆరోగ్యకారక వాతావరణం మరింతగా అభివృద్ధి చెందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎక్స్ మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, జిమ్ నిర్వాహకులు, యువత తదితరులు భారీగా పాల్గొన్నారు.

# పేదలపాటి పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

- వివేక్ వెంకటస్వామి కి జన్మదిన శుభాకాంక్షలు

ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో నవంబర్ 30 (తెలంగాణ పత్రిక)

ఖమ్మం నగరం: తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ కర్మగారాలు ఘనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కి ఖమ్మం కరాటే వేణు జన్మదిన శుభాకాంక్షలు ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పాటి పెన్నిధి మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి ఇలాంటి జన్మదిన వేడుకలు నూటికి నూరు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ తెలంగాణ ఆకాంక్ష తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అధిరోహించి మంచి పదవులు పొందే విధంగా ఆ భగవంతుని కృప కటాక్షాలు రెండుగా ఉండాలని మాల మహానాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ కరాటే వేణు అభినందనలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## వీణవంక లో ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో 40 ఎకరాల పంట పొలాలు తడిసిన వైనం

- ఆగమైన అన్నదాతలు గతిలేక,అధిక వ్యయంతో ట్రాకులతో కోతలు..

వీణవంక ప్రతినిధి, నవంబర్ 30 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలోని వీణవంక శివార్లో గల వీణవంక చెరువు కింది పొలాలు, ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో ఎండిన పొలాలు తడవడంతో అన్నదాతలు ఆగమయ్యారు. గత మాసంలో వర్షాలు అధికంగా కురవడంతో భూమిలో తేమశాతం తగ్గక పోవడంతో, ఒక వారం విరమణ ఇవ్వడంతో పంట పొలాలలో తేమ శాతం తగ్గుతుందని రైతులు సంతోషపడగా, నవంబర్ 23 ఆదివారం కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఒకేసారి నీటిని కాలువలకు దారి మళ్ళించగా, 40 ఎకరాలలో ఎండిన పంట సాగు నీటితో తడిసిపోయింది. రైతులు లబోదిబో మ్మంటూ చేసేదేమీ లేక, వారం రోజులుగా ట్రాక్ మిషన్ కోసం తిరుగుతూ, ఆదివారం అధిక వెయ్యం భరించి గంటకు 4 వేల రూపాయల చొప్పున



ట్రాకులతో వరి కోతలు ప్రారంభించారు. రైతులు మాట్లాడుతూ మిషన్ కాకతీయ పథకంలో తూము రిపేరు చెయ్యకపోవడంతో తూము నుండి గత5 సంవత్సరాలు సాగునీరు వృధాగా బయటికి వెళ్లిపోతున్న పట్టింపు కరువైందని, ఏండ్లు గడుస్తున్న ఇరిగేషన్ అధికారులు వీణవంక చెరువు తూము రిపేరు చేయమని చెప్పిన స్పందించలేదని, గతంలో పనిచేసిన ఏఈగా స్వామి దాస్ కు రైతులు స్వయంగా విన్నవించుకున్న చెరువు మరమ్మత్తులు ఇంతవరకు చేపట్టలేదని, కనీసం కిందిస్థాయి



సిబ్బంది కూడా చెరువు ను పట్టించుకున్న దాఖాలలు లేవని, ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు మేల్కొని , వీణవంక చెరువు సంరక్షణకు ముందడుగు వేసి, రైతుల కలుపుతరువైన వీణవంక చెరువును కాపాడి, చెరువు తూములు మరమ్మత్తులు చేపట్టి రైతన్నలను ఆదుకోవాలని, వీణవంక చెరువు కింది రైతులు జిల్లా అధికారులను,మండల అధికారులను వేడుకుంటు న్నారు.

# నకిలీ బంగారు బిస్కెట్ అంటగట్టి ఐదు లక్షలతో ఉడాయింపు



- నలుగురు ఏపి గుంటూరు వాసులను రెండు గంటల్లోనే అరెస్టు చేసిన నిజామాబాద్ పోలీసులు

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 30, తెలంగాణ పత్రిక

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సీతారం నగర్ కాలనీకి చెందిన మోరా వనిత శ్రీనివాస్ ఇంట్లో ఎవరో గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు వచ్చి బంగారం అమ్మే నెపంతో వచ్చి ఐదు లక్షల డబ్బు ను దొంగిలించారు.. ఈ మేరకు బాధితులు ఐదో టౌన్ పోలీసు స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ చేపట్టి కేవలం రెండు గంటల్లోనే కేసును ఛేదించారు.. నిందితులను పట్టుకున్నారు.. నిజామాబాద్ ఎసిపి రాజా వెంకట్ రెడ్డి వివరాలు వెల్లడించారు.. ఆంధ్ర ప్రదేశ్ గుంటూరు స్వర్ణ భారతి కాలనీ చెందిన నలుగురు నిందితులను అరెస్టు చేశారు.. తురక శివయ్య, తన్నీరు అంజమ్మ, తన్నీరు అంకమ్మ, నర్సింహా రావు, తన్నీరు గంగరాజు గుంటూరులో లేబర్ పని చేసుకుంటూ జీవిస్తుంటారు. వారికి సుమారు నాలుగు నెలల క్రితం మూడు నకిలీ బంగారు బిస్కెట్ లను మోసం చేసే ఉద్దేశ్యంతో ఎవరికైనా స్థానికంగా అమ్ముదామని ప్రయత్నించగా కుదరలేదు. నిందితురాలు అంజమ్మ ఇంతకుముందే నిజామాబాద్ లో లేబర్ పని చేసుకుంటూ బ్రతికిన అనుభవం ఉండడంతో ఆమె ద్వారా నకిలీ బంగారాన్ని వారు నిజామాబాద్ తీసుకోని వచ్చి నిజామాబాద్ నగరంలోని శివాజీ నగర్ ప్రాంతంలో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని వాళ్ళ దగ్గర గల నకిలీ బంగారాన్ని అమ్మే ప్రయత్నం చేశారు.. సీతారాం నగర్ కి చెందిన మోర వనిత శ్రీనివాస్ దంపతులకు చెందిన మిల్క్ షాప్ లో పాలు కొనే సందర్భంలో పలుమార్లు సంప్రదించి వారు తమ దగ్గర గల బంగారంలో ఒక బిస్కెట్ ఉందని నమ్మబలికారు. అది చూపించి



బంగారం దాదాపు 350 గ్రాములు ఉంటుందని బయట అమ్మితే 30 లక్షల వరకు వస్తుంది కావున మాకు పది లక్షలు ఇచ్చి బంగారాన్ని తీసుకోమని చెప్పారు.. దానికి వారు సరేనని కానీ అంత డబ్బు ఇవ్వలేము అని చెప్పి ఐదు లక్షలు ఇస్తామనడంతో దానికి నిందితులు సరేనని ఒప్పుకున్నారు. నిందితులు ఒక నకిలీ బంగారం బిస్కెట్ ని ఇచ్చి ఐదు లక్షల రూపాయలు తీసుకొని అక్కడి నుండి ఊడాయించారు.. తర్వాత అనుమానం వచ్చి ఆ బంగారాన్ని పరీక్షించుకోగా అది నకిలీ అని తేలడంతో పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు ఇచ్చారు.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి అన్ని కోణాలలో విచారించగా నిందితులు డిచ్ పల్లి రైల్వే స్టేషన్ లో ఉన్నారనే పక్కా సమాచారంతో వెళ్లి తనిఖీ చేసి పట్టుకున్నారు.. వారి వద్ద నుంచి 5 లక్షల నగదు, నకిలీ బంగారం- 960 గ్రాముల మూడు నకిలీ బంగారం బిస్కెట్లు, స్మార్ట్ ఐ పాడ్ స్వాదీనం చేసుకున్నారు. అరెస్టు చేసి రిమాండ్ కు పంపించారు. నిజామాబాదు డివిజన్ అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ ఎల్.రాజా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు టీం లుగా ఏర్పడి శ్రీనివాస్ నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎం. గంగాధర్ సబ్ ఇన్స్పెక్టర్ పిఎస్ ఐదు, సిబ్బంది కేసును వివిధ కోణాలలో పరిశోధించి దొంగతనం కేసులో నిందితులు %శ్రీ%గా ఉన్న తురక శివయ్య, అంజమ్మ , అంకమ్మ , గంగరాజులను రెండు గంటల్లోనే పట్టుకున్నారు, నిందితులను పట్టుకున్న పై పోలీసు సిబ్బంది అందరిని ఎసిపి ఎల్.రాజా వెంకట్ రెడ్డ అభినందించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
సోమవారం
డిసెంబర్ 1 2025
కరీంనగర్



## పంచాయతీ ఎన్నికలు ఫ్రీ ఫెయిర్ గా నిర్వహించాలి. సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నర్సింహా రెడ్డి

- ఎం.సి.సి ఉల్లంఘనల పట్ల కఠినంగా వ్యవహరించాలి
- ఎన్నికల ఫిర్యాదుల నమోదుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు
- ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించాలి
- ఎన్నికల ప్రచార ప్రక్రియ రెవెన్యూ అధికారులు రెగ్యులర్ గా మానిటర్ చేయాలి






పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 30 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లాలో పంచాయతీ ఎన్నికలు ఫ్రీ ఫెయిర్ గా నిర్వహించాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నర్సింహా రెడ్డి అన్నారు.ఆదివారం సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నర్సింహా రెడ్డి పెద్దపల్లి జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి కరుణాకర్, అదనపు కలెక్టర్ లు జె.అరుణ శ్రీ , డి.వేణులతో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నర్సింహా రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఎన్నిక మొదటిసారిగా నిర్వహిస్తున్నట్లు భావించి అధికారులు పని చేయాలని అన్నారు. ఎం.సి.సి అమలులో ఎటువంటి నిర్లక్ష్యం వహించడానికి వీలు లేదని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించేలా చూడాలన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో జరిగే ప్రతి ఖర్చు వివరాలు కట్టుదిట్టంగా అభ్యర్థి ఖాతాలో నమోదు చేయాలని అన్నారు. పోలింగ్ , కౌంటింగ్ కేంద్రాలు వేర్వేరు ఉన్న చోట బ్యాలెట్ తరలింపు అప్రమత్తంగా చేయాలన్నారు.ప్రతి విడత పోలింగ్ కు రెండు రోజుల ముందు వైన్ షాప్స్ మూసి వేసేలా చూడాలని అన్నారు. తనిఖీ లలో జప్తు చేసే నిధులు నిబంధనలు ప్రకారం చేయాలని పంచాయతీ ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించాలని, ఎక్కడ చిన్న పొరపాటు కావడానికి ఆస్కారం లేదని, ఫ్రీ అండ్ ఫేయిర్ గా ఎన్నికలు నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. ఎం.సి.సి. నిబంధనల ఉల్లంఘనలు జర్గకుండా చూడాలని, అభ్యర్థులు వినూత్న రీతిలో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నిస్తారని, దీనిని నిరోధించేందుకు పక్కా నిఘా పెట్టాలన్నారు. నామినేషన్ల సమయంలో అభ్యర్థులకు ఎన్నికల ఖర్చుల పరిమితి వివరాలు అందించాలని, నామినేషన్ లో ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత పోటీలో ఉండే ప్రతి అభ్యర్థికి ఎన్నికల ప్రచార వ్యయ వివరాల నమోదు చేసేందుకు రిజిస్టర్ లు కేటాయించాలని ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది ఎక్కడా కూడా ఎన్నికల ప్రచారంలో భాగస్వామ్యం కావద్దని స్పష్టంగా తెలిపారు. అభ్యర్థుల ఫిర్యాదుల స్వీకరణ కు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని, తద్వారా ఎన్నికల పట్ల నమ్మకం పెరుగుతుందని, చిన్న ఫిర్యాదును కూడా నిర్లక్ష్యం చేయవద్దని ప్రతి ఒక్కరు తమ విధులను పకడ్బందీగా నిర్వహిస్తూ బృందంగా పని చేయాలని, ఎన్నికలు పారదర్శకంగా జరగాలని అన్నారు. ఎఫ్.సి.టి , ఎస్.ఎస్.టి ఏర్పాటు పట్ల విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. అనంతరం ఎన్నికల సిబ్బంది శిక్షణ, బ్యాలెట్ పేపర్, ప్రింటింగ్ మేటిరయల్ , బ్యాలెట్ బాక్స్, రవాణా వాహనాలు, గుర్తుల కేటాయింపు మొదలగు వివిధ అంశాలకు సంబంధించిన అంశాలను ఆయన అడిగి తెలుసు కున్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడు తూ,పెద్దపల్లి జిల్లా పరిధిలో మొదటి విడత డిసెంబర్ 11న 99 గ్రామాలు, 896 వార్డులకు , రెండవ విడత డిసెంబర్ 14న 73 గ్రామాలు, 684 వార్డులకు , మూడవ విడత డిసెంబర్ 17న 91 గ్రామాలు, 852 వార్డులకు ఎన్నికల జరుగుతాయన్నారు. మొదటి విడత జరిగే 99 గ్రామ పంచాయతీలకు 823 నామినేషన్ స్వీకరించామని, రెండవ విడత నోటిఫికేషన్ నేడు విడుదల చేయడం జరిగిందని అన్నారు. నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేస్తున్నామని, ఎన్నికల ప్రచార ఖర్చులను నమోదు చేసేందుకు ధరల లిస్టు సిద్ధం చేశామన్నారు. పంచాయతి ఎన్నికలకు సంబంధించి కలెక్టరేట్ లో హెల్ప్ డిస్క్ ఏర్పాటు చేశామని, అది 24 గంటలు పని చేసేలా మూడు షిఫ్టులలో సిబ్బంది నియమించామన్నారు. ఎన్నికల సంబంధించి వచ్చే వివిధ ఫిర్యాదులను పరిశీలించే సమస్యలను పరిష్కరించేందుకు వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ర్యాలీలు,సభల నిర్వహణకు తహసిల్దార్, పోలీస్ అధికారులు అనుమతి అందించేలా వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ల ముగిసి అభ్యర్థుల ఫైనల్ అయిన తర్వాత ప్రలోభాలు పెరిగే అవకాశం ఉందని, క్షేత్రస్థాయిలో బృందాలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎన్నికల ప్రచారం ను తహసిల్దార్ , ఆర్డిఓ రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, కులాలు మతాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే రికార్డు చేసి నిబంధనలను ప్రకారం వారిని పోటీ నుంచి తొలగించే అవకాశం ఉంటుందన్నారు.ఎన్నికల సిబ్బంది కేటాయింపు పోలింగ్ కేంద్రాల వారీగా 3వ ర్యాండమైజేషన్ సాధారణ పరిశీలకుల ఆధ్వర్యంలో చేపట్టాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చాలా తీవ్రంగా ఉంటుందని, ఎక్కడ ఎటువంటి దుర్ఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రౌడీ షీటర్లు, గత ఎన్నికల్లో సమస్యల సృష్టించిన వారిని బైండోవర్ చేయాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్నారు. కులాలు, మతాల మధ్య ఎటువంటి విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలు ఉపేక్షించడం జరగదని , బెల్ట్ షాపులను మూసి వేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు బి.గంగయ్య, సురేష్, డీసీపీ. రామ్ రెడ్డి ,ఏసిపి రమేష్, జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, డిపిఓ వీరు బుచ్చయ్య, సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా. APJ అబ్దుల్ కలాం మెమోరియల్ అవార్డుల ప్రదానం

- కత్తెరపాక రాజేష్‌కు గోల్డెన్ నంది అవార్డు

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 30 :






సామాజిక సేవా రంగంలో అత్యుత్తమ కృషి చేసిన వారికి అందించే ప్రతిష్టాత్మకమైన డా. ఏపీజే అబ్దుల్ కలాం మెమోరియల్ ఎక్సలెన్స్ అవార్డులు ,గోల్డ్ నంది అవార్డుల వేడుక ఆదివారం హైదరాబాద్‌లోని బిర్లా ఆడిటోరియంలో అత్యంత వైభవంగా జరిగింది. ప్రముఖుల చేతుల మీదుగా పురస్కార ప్రదానం ఈ మెగా ఈవెంట్‌కు ముఖ్య అతిథులుగా మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి గారు, సినీ పరిశ్రమ నుండి ప్రముఖ సంగీత దర్శకురాలు మహతి గారు, మరియు బిగ్‌బాస్ ఫేమ్ మానికంట గారు హాజరయ్యారు. అతిథులుగా విచ్చేసిన ప్రముఖుల చేతుల మీదుగా వివిధ రంగాలలో విశేష కృషి చేసిన వారికి అవార్డులను అందించారు. ఆదిలాబాద్ సేవకు గోల్డెన్ నంది అవార్డు ఈ సందర్భంగా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన యువ సామాజిక కార్యకర్త కత్తెరపాక రాజేష్ కుమార్ (జన్నారం మండలం, కామన్‌పల్లి గ్రామం) కు 'బెస్ట్ సోషల్ సర్వీస్' విభాగంలో ప్రతిష్టాత్మకమైన గోల్డెన్ నంది అవార్డు లభించింది. ముఖ్యంగా కరోనా సమయంలో గిరిజన పేద ప్రజలకు, అత్యవసర సేవలు అవసరమైన వారికి రాజేష్ కుమార్ అందించిన నిస్వార్థ సేవలను ప్రముఖులు కొనియాడారు. మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి గారు రాజేష్‌కు అవార్డును ప్రదానం చేసి, యువత సామాజిక సేవలో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. సంగీత దర్శకురాలు మహతి, బిగ్‌బాస్ మానికంట కూడా రాజేష్‌ను అభినందిస్తూ, ఆయన సేవలు సమాజంలో మార్పునకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. కత్తెరపాక రాజేష్ కుమార్ ఈ అవార్డును అందుకున్న సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలు, ఆయన స్వగ్రామం కామన్‌పల్లి వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## బోధన్ లో సంతాన నాగమ్మ 16.వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.





తెలంగాణ పత్రిక బోధన్ మండలం. నవంబర్ 30.

నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం. ఏక చక్కర్ నగర్ లో శ్రీ సంతాన నాగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు ఉదయం 8. గంటల నుండి 11 గంటల వరకు ప్రత్యేక పూజలు మరియు అమ్మవారికి పాలఅభిషేకం సంతానం.లేని వారికి సంతానం కోసం ఎంతోమంది భక్తులు ఈ అమ్మవారి ఆలయానికి వచ్చి మొక్కుకొని వెళ్తారు బోధన్ మండలంలో శ్రీ సంతాన నాగమ్మ కీ సంతానం భీమయ్య గారు సంతానం కోసం మొక్కుకొని వెళ్తే వారి యొక్క మొక్కును తీర్చడం ఈ యొక్క సంతాన నాగమయొక్క ప్రత్యేకత ఇప్పుడు వరకు దాదాపు మూడు నాలుగు వేల పైచిలుకు భక్తులకు సంతానం కలిగిస్తుంది సంతన నాగమ్మ దగ్గరికి వచ్చి తొట్లాలివ్వడం ముక్కులు తీర్చుకోవడం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారి ఆలయంలో ఈ 16వ వార్షికోత్సవంలో కార్యక్రమంలో పిల్లాపాపలతో కలిసి వచ్చి పూజలు చేసుకుని అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది ప్రతి 16వ వార్షికోత్సవం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి తీర్థప్రసాదాలు తీసుకోవడం మరియు అలాగే ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించిన. వ్యవస్థాపకులు గుమ్ముల అశోక్ రెడ్డి. రవి సాయి రెడ్డి గంగాధర్ నారాయణ జే శ్రావణ్ ఆలయ వ్యవస్థాపకులు మరియు కమిటీ సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు



ఓదెల నవంబర్ 30 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి 68వ జన్మదిన వేడుకల ను ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు అర్చనలు చేశారు అనంతరం స్వీట్లు పంచిపెట్టారు ఈ సందర్భంగా అల్లం సతీష్ మాట్లాడుతూ మంత్రి వివేక్ వెంకటస్వామి అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఆరోగ్యంగా ఉండి మరిన్ని పదవులు అలంకరించి ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని అదేవిధంగా ఓదెల మండలానికి మంత్రి గారికి ఒక మంచి అభినవ సంబంధం ఏర్పడదని దాని ద్వారా ఓదెల మండలానికి ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తారని ఆశిస్తూ వారు ఎప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్. మాజీ ఎంపిటిసిలు ఆవుల ముత్తయ్య సాతోరి రవి పలకల సాగర్ రెడ్డి వంగ రవీందర్ పలకల కరుణాకర్ రెడ్డి.గీస రాజు అలుగువెల్లి రవీందర్ శ్రీమంతుల చంద్రమౌళి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడిదల రామాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం ప్రాకారం నిర్మాణ పనులకు శంకుస్థాపన పటాన్చెరు ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 30 తెలంగాణ పత్రిక

గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో గల రామాలయం జీర్ణోదారణ పనులకు సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం హానర్ ల్యాబ్ పరిశ్రమ సహకారంతో ఒక కోటి పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఆలయం ప్రాకారం నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శతాబ్దాల చరిత్ర కలిగిన ఆలయాన్ని దైవత్వం ఉట్టిపడేలా పునర్నిర్మిస్తున్నామని తెలిపారు. దేవాలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ దశరథ్, సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు బాల్ రెడ్డి, పరిశ్రమ ప్రతినిధి రవీందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చరిత్రలో కనివిని ఎరగని రీతిలో చిన్నగోపతి ఎన్నికల్లో 10మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో

నవంబర్ 30 కొణిజర్ల (తెలంగాణ పత్రిక)



కొణిజర్ల మండలం: చిన్న గోపతి గ్రామపంచాయతీ ఎన్నిక ల్లో పది మంది సర్పంచ్ అభ్యర్థులు గా నామినేషన్లు వేశారు ఈ నామినేషన్‌లో వివిధ పార్టీల వారు ఇలా బరిలో ఉన్నారు అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థులు ముగ్గురు. బిఆర్ఎస్ పార్టీ నుండి ముగ్గురు. సిపిఐ పార్టీ నుండి ఒకరు, సిపిఎం నుండి ఒకరు, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఇద్దరు మొత్తం పదిమంది బరిలో ఉన్నారు అదేవిధంగా వార్డు మెంబర్లు కూడా యువతకి కేటాయించడం జరిగింది గత హయాంలో యువతి యువకులను ప్రోత్సహించకపోవడంతో ఇప్పుడు ఉన్న యువత ప్రతి వార్డులో కూడా కొత్త వాళ్లు ఉండడం గ్రామ ప్రజలు గుసగుసలు.. చరిత్రలో చూసుకుంటే అప్పటి నుండి ఇంతవరకు ఇలాంటి సంఘటన లు ఇదివరకు ఎప్పుడు జరగలేదు కానీ ఇప్పుడు గ్రామ ప్రజలు ప్రశ్నించే స్థాయికి ఎదిగారు ఉత్సాహంగా గత ప్రభుత్వాల మీద వ్యతిరేక భావంతో గ్రామపంచాయతీకి పది మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు ఎవరిని ఎంచుకోవాలో గ్రామ ప్రజలు డైలమాలో పడ్డారు ఎవరిని గెలిపిస్తే గ్రామము అభివృద్ధి చెందుతుందో అని ఆలోచన చేస్తున్నారు. ఈ నామినేషన్ డిసెంబర్ రెండో తారీకు వరకు అభ్యర్థులు ఎవరు బరిలో ఉంటారు ఎవరు విరమించుకుంటారో వేచి చూడాలి ఒకవేళ వివిధ పార్టీల పొత్తులు ఖరారు కావాల్సి ఉంది పోటీ చేసిన అభ్యర్థులు పొత్తులపై చర్చలు జరుపుతున్నారని తాజా సమాచారం సర్పంచులు, వార్డు నెంబర్లు ఎవరు బరిలో ఉండేది డిసెంబర్ 3న తేలనుంది. బరిలో ఉన్న అభ్యర్థులు డిసెంబర్ 11న ఎన్నికలు పోటీలో నిలిచిన అభ్యర్థులు అదే రోజు సాయంత్రం ఫలితాలు వెలువడతాయి అప్పటివరకు వేచి చూడాలి ఏం జరుగుతుందో రసవత్తరంగా చిన్నగోపతి గ్రామ పంచాయతీ ఎన్నికలు.

## రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు

- మొగుళ్ళపల్లి ఎస్ఐ బోరగాల అశోక్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక (నవంబర్, 30)



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని మొగుళ్ళపల్లి ఎస్ఐ బోరగాల అశోక్ హెచ్చ రించారు. ఆదివారం ఆయన తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియాలో ప్రత్యర్థు లపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు, పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇతరుల మనోభావాలు దెబ్బ తినేలా దుష్ప్రచారం చేసే వ్యక్తుల పై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏదైనా ఇతరులకు హాని కలిగించే పోస్టులు షేర్ చేసినా నేరంగా పరిగణించి గ్రూప్ అడ్మిన్ ను కూడా బాధ్యులను చేసి కేసులు నమోదు చేస్తామన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

## సుంకిశాల సర్పంచ్ అభ్యర్థిగా ఆశీర్వదించి గెలిపించండి.

- గ్రామ సర్పంచ్ గా నామినేషన్ దాఖలు.
- చెరుకు లక్ష్మి శివయ్య గౌడ్



తెలంగాణ పత్రిక వలిగొండ నవంబర్ 30

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మన గ్రామానికి సేవ చేయడానికి ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని గతంలో మన గ్రామానికి సేవ చేశానని మరొకసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించి గెలిపించాలని చెరుకు లక్ష్మి శివయ్య గౌడు అన్నారు మీకు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో నెరవేరుస్తానని గ్రామాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచుతానని పార్టీలకు అతీతంగా నాకు ఓటు వేసి గెలిపించి ఆశీర్వదిస్తారని చెరుకు లక్ష్మీ శివయ్య గౌడ్ అన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబర్ 30.

వలిగొండ మండల పరిధిలో ఈ రోజున గురునాథ్ పల్లి గ్రామానికి చెందిన జక్క శ్రీనివాస్ గారు అనారోగ్యంతో మరణించారు అని, సమాచారం తెలిసిన వెంటనే వారి కుటుంబ సభ్యులకి, AJR ఫౌండేషన్ అధినేత 5000/-రూపాయలు అందజేయడం జరిగింది కార్యక్రమం లో , గ్రామ శాఖ అధ్యక్షులు, తోట శ్రీనివాస్ జోవీ సత్తయ్య మంజుల మాజీ సర్పంచ్ గురునాథ్ పల్లి , గ్రామ యువత పాల్గొన్నారు.

## సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేసిన లింగంపల్లి రమేష్.

- సర్పంచ్‌గా గెలిపించాలని గుండ్ల కర్తి గ్రామ ప్రజలకు విన్నపం.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక (నవంబర్, 30)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం గుండ్ల కర్తి గ్రామానికి చెందిన లింగంపల్లి రమేష్. శుక్రవారం రోజున గండ్ర సత్య నారాయణ రావు. ఆశీస్సుల తో మరియు గుండ్ల కర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దర్శనాల చంద్రమౌళి అండతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి లింగంపల్లి రమేష్. శుక్రవారం రోజున నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పలాల గురించి ఆయన వివరించారు. గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులతో, గ్రామాన్ని అభివృద్ధి పథంలో దూసుకెళ్తానని గ్రామ ప్రజల ఆశలను వమ్ము చేయకుండా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు.

## వేములవాడ పట్టణంతోపాటు రాజన్న ఆలయ అభివృద్ధి: సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సయ్యద్ సాబీర్

- ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నేతృత్వంలో పనిచేయడం సంతోషంగా గర్వకారణంగా ఉంది

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 30, తెలంగాణ పత్రిక





సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వేములవాడ రాజన్న ఆలయంతో పాటు పట్టణ అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్నారని సీనియర్ కాంగ్రెస్ నాయకులు,తిప్పాపురం ఇందిరమ్మ కమిటీ సభ్యులు సయ్యద్ సాబీర్ అన్నారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ఇచ్చిన హామీల మేరకు వేములవాడ రాజన్న ఆలయాభివృద్ధితో పాటు పట్టణాభివృద్ధి చేస్తూ ముందుకు సాగడం సంతోషం గా ఉందన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, వేములవాడ పట్టణంతో కనెక్టివిటీ కోసం పల్లెలకు కూడా వాగులపై కాలువలపై బ్రిడ్జిలు నిర్మించాలని విషయాన్ని గుర్తు చేశారు. స్థానికంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నారని అన్నారు. పట్టణంలోని మూల వాగు పై నిలిచిపోయిన బ్రిడ్జి నిర్మాణ పనులను సైతం పునః ప్రారంభం చేశారన్నారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నేతృత్వంలో పనిచేస్తూ ముందుకు సాగడం తమకెంతో గర్వకారణంగా సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. నూతన రేషన్ కార్డులు కూడా ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిందని సయ్యద్ సాబీర్ పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల పాటు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయాలు సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి లేదంటే నాలుక కోస్తాం

- స్థాయికి మించి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు
- కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జీ మిడిదొడ్డి రాజు

హుజురాబాద్ నవంబర్ 30 (తెలంగాణ పత్రిక)

చిల్లర పైసల కోసం ఎవడి బూట్లయినా నాకడానికి సిద్ధపడేవాళ్లు, బర్రెకు గడ్డి పెట్టి దున్నపోతుకు పాలు పితికే రకానికి చెందిన వాళ్లు ప్రణవన్న ను విమర్శించే ముందు మీ స్థాయి ఏంటో తెలుసుకుని మాట్లాడాలని హుజురాబాద్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జీ మిడిదొడ్డి రాజు అన్నారు. సొంత ఊరిలోనే దళిత బంధు ఇప్పిస్తానని 10000/-రూపాయల నుండి 150000/-రూపాయల వరకు దళిత బంధు లబ్ధిదారుల వద్ద వసూలు చేసి అందులో సగం మందికి పైగా మొండి చేయి చూపెట్టి వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇవ్వడానికి కూడా ముందుకు రాకుండా మొహం చాటేస్తూ దళిత బంధు లబ్ధిదారులను ముప్పతిప్పలు పెడుతున్నటు వంటి నాయకులు కూడా ప్రణవన్న ను విమర్శిం చడం సిగ్గుచేటు. బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ కాంగ్రెస్ నాయకుల మోచేతి నీళ్లు తాగే నాయకులు ప్రణవన్న ను అనుచిత మాటలు మాట్లాడడం పై ఆత్మ విమర్శ చేసుకోవాలని, కౌశిక్ రెడ్డి మెప్పు పొందడం కోసం ప్రణవన్న పై వ్యాఖ్యలు చేసే బిఆర్ఎస్ నాయకులు ప్రణవన్న ఇంటి చుట్టూ, ప్రణవన్న ముఖ్య అనుచరుల చుట్టూ ఎందుకు ప్రదక్షిణలు చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. హుజురాబాద్ నియోజకవర్గం లో ప్రణవన్న కు ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు మతి భ్రమించినట్లు మాట్లాడుతున్నారని హుజురాబాద్ నియోజకవర్గంలో ఏ గ్రామంలో అడిగినా పాడి కౌశిక్ రెడ్డి పాడే ఎక్కుతాను అంటే ఓట్లు వేశామే తప్ప పాడి



కౌశిక్ రెడ్డి మొహం చూసి కాదని ప్రజలు అంటున్నా రనేది బిఆర్ఎస్ నాయకులు గ్రహించుకోవాలని, మరొకసారి ప్రణవన్న పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహిస్తూ ఊరుకోమని రాజు హెచ్చరించారు.

## నూతన కాలనీలకు స్వచ్ఛ జలాలు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 30 తెలంగాణ పత్రిక

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలోనినూతన కాలనీలకు సైతం మిషన్ భగీరథ మరియు జలమండలి ద్వారా స్వచ్ఛ జలాలు అందించేందుకు కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీలో గల అపార్ట్మెంట్ వాసులకు జలమండలి ద్వారా మంచినీటి పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు నూతన రిజర్వాయర్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కృషి డిఫెన్స్ కాలనీ అధ్యక్షులు అమరేందర్, జనరల్ సెక్రటరీ ఐలయ్య, శ్రీరాములు, కేడీసీ




అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ అరుణ్ బాబు యాదవ్, జనరల్ సెక్రటరీ కోట గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఊట్లపల్లి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థిగా కోడూరి జ్యోతి నామినేషన్

- నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆత్మ కమిటీ చైర్మన్

అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 30, తెలంగాణ పత్రిక.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం లోని ఊట్లపల్లి పంచాయతీలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాజకీయ పరంగా చురుగ్గా మారుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ తరఫున కోడూరి జ్యోతి మహిళ రిజర్వేషన్ స్థానంలో ఈరోజు అధికారికంగా తన నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం నుంచే ఊట్లపల్లి గ్రామంలో ఎన్నికల సందడి నెలకొంది. కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక మహిళలు ప్రతినిధులు, యువకులు, గ్రామ పెద్దలు భారీగా గుమికూడి కోడూరి జ్యోతి నామినేషన్ అనంతరం ఆమె ఊట్లపల్లి పంచాయతీ కార్యాలయం లో ఎన్నికల పంచాయతీఅధికారి సమక్షంలో తన



నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నామినేషన్ అనంతరం కోడూరి జ్యోతి మీడియాతో మాట్లాడుతూ "ఊట్లపల్లి గ్రామ అభివృద్ధికే మా ప్రాముఖ్యత. తాగునీరు, రహదారులు, శానిటేషన్, కాలువల శు భ్రత, మురుగునీటి డ్రైనేజ్ వంటి సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుంటాము. మహిళల కోసం స్వయం సహాయక సంఘాలకు మరింత ప్రోత్సాహం అందిస్తాము. కాంగ్రెస్ పార్టీ పాలనలో గ్రామాలు మాత్రమే కాదు, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయి" అని తెలిపారు. అభ్యర్థి భర్త కోడూరి శ్రీను మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆశీర్వాదం తమ కుటుంబానికి ఎప్పటికప్పుడు లభిస్తోందని, జ్యోతి విజయం ఖాయమని నమ్ముతున్నట్లు చెప్పారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ "జ్యోతి చదువుకున్న, శ్రమజీవి, నిత్యం గ్రామ ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకుంటూ ఉంటుంది. ఆమె నాయకత్వం వల్ల ఊట్లపల్లి గ్రామపంచాయతీకి, మంచి జరుగుతుందనే నమ్మకం ఉంది" అని అభిప్రాయపడ్డారు. గ్రామంలో ఇతర పార్టీల అభ్యర్థులు కూడా వ్యూహరచన ప్రారంభించడంతో ఊట్లపల్లి ఎన్నికల బరిలో హోరాహోరీ పోరు నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## నేడు వేములకొండ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబర్ 30.

వేములకొండ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ సీపీఐ పార్టీలు బలపరిచిన అభ్యర్థిగా అనగా 01/12/2025 రోజున ఉదయం 10:30 గంటలకు నామినేషన్ వేయడం జరుగుతుంది కావున వేములకొండ గ్రామ ప్రజలు ఈ నామినేషన్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని సమయం తక్కువ ఉండటం వల్ల అందరినీ కలువలేకపోవడం జరిగింది గ్రామ ప్రజలందరినీ త్వరలో వ్యక్తిగతంగా కలిసి నన్ను గెలిపిస్తే నేను గ్రామ అభివృద్ధి కి చేయబోయే కార్యక్రమాలని రేపు తెలియజేస్తాను అదే విధంగా సామాజిక మాధ్యమాల ద్వారా మీకు చేరే విధంగా చేస్తాను కావున రేపు జరగబోయే నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఏర్పుల వెంకటేశం కాంగ్రెస్ సీపీఐ పార్టీలు బలపరిచిన అభ్యర్థి మీడియా ద్వారా ప్రజలను కోరినారు.



# ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

**దేవరుప్పుల, నవంబర్ 30 తెలంగాణ పత్రిక):**

మండలంలోని ధర్మపురం గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు పిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ధర్మపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్‌కు కీలకంగా ఉన్న కొంతమంది వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ అభ్యర్థి గెలుపు సునాయాసమైందని కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొత్తగా చేరిన నాయకులు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వమే సరైన దిశలో పని చేస్తోందని, అందుకే తమ రాజకీయ ప్రయాణాన్ని కాంగ్రెస్ వైపు మళ్లించినట్లు తెలిపారు. గ్రామాల్లో కాంగ్రెస్ జోరు పెరుగుతుండగా, బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున వదిలి కాంగ్రెస్ వైపు చూడటం ప్రస్తుత రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిందనీ కాంగ్రెస్ శ్రేణులు



ఆశాభావం వ్యక్తం చేశారు. ధర్మపురం గ్రామంలో చోటుచేసుకున్న ఈ చేరికలతో స్థానిక ఎన్నికల వాతావరణం మరింత ఓ పందికొండని భీమా వ్యక్తం చేశారు..

# ముగిసిన నామినేషన్ల పర్వం

**కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 30**

నామినేషన్ ఆఖరి రోజైన శనివారం సర్పంచ్ అభ్యర్థులు భార్య నామినేషన్లు ఫోటో దాఖలు చేశారు జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలో సర్పంచ్ బరిలో నిలిచే ఆశవాహులు చివరి రోజున భారీగా కోటికి జై కొట్టారు నామినేషన్ల మొదటి రోజు నుండి చివరి రోజు అయిన శనివారం వరకు 131 మంది సర్పంచ్ అభ్యర్థులు 472 మంది వార్డు సభ్యులు నామినేషన్లు వేసినట్టు ఎంపీడీవో శంకర్ తెలిపారు మరీ ముఖ్యంగా మండల కేంద్రంలో అత్యధికంగా 15 నామినేషన్లు వేశారు అలాగే రెండవ స్థానంలో భూషణ్రావుపేట్ గ్రామంలో 14 నామినేషన్లు వేశారు అలాగే చిన్న గ్రామలలో ఒకటైన దుంపేట గ్రామంలో కూడా 10 నామినేషన్లు అభ్యర్థులు దాఖలు చేశారు.




అలాగే గంభీర్ పూర్ లో 10, ఇప్ప పెల్లిలో 8, దూలూరులో 9, తండ్రియాలలో 7, అంబర్పేట 7, చింతకుంట 7, బొమ్మన ,కలికోట, సిరికొండ ,తకల్లపల్లి గ్రామాల్లో 6, పెగ్గర్ల 5, పోసానిపేట 4, పోతారం, తుర్తి, రాజారాం తండా 3, అత్యల్పంగా ఊట్పల్లి లో 2, సర్పంచ్ అభ్యర్థులు నామినేషను పత్రాలను సమర్పించారు కాగా వార్డు సభ్యుల నామినేషన్లు. విషయానికి వస్తే మండలంలోని అధికంగా 45 నామినేషన్లు దాఖలు చేసిన గ్రామంగా తండ్రియాల నిలిచింది తదుపరి స్థానంలో సిరికొండ 41 నామినేషన్లు వేశారు అత్యల్పంగా రాజారాం తండాలో వార్డ్ సభ్యులు 7 నామినేషన్లు దాఖలు చేశారు కాగా గంభీర్పూర్లో 9వ వార్డులో ఎగుర్ల రాజు, 10 వార్డులో గండి తిరుపతి, తండ్రియాల 8 వార్డులో మంచాల మమత-మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సమాచారం అయితే ఆదివారం నామి నేషన్ల పరిశీలన అర్హుల వివరాలు వెల్లడిస్తామని, సోమవారం ఆపిళ్ళ స్వీకరణ, డిసెంబర్ 3న ఉపసంహరణ ఉంటుందని ఎంపీడీవో శంకర్ తెలిపారు అనంతరం అభ్యర్థుల వివరాలతో పాటు వారికి గుర్తులు కేటాయిస్తామని ఆయన తెలిపారు.

## =నల్గొండ జిల్లాకు చెందిన బీసీ బిడ్డ యాదగిరి యాదవ్ ను సర్పంచ్ గా పోటీ చేయవద్దని కిడ్నాప్ చేసి తీవ్రంగా కొట్టిన వారిని కఠినంగా శిక్షించాలి

- బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక ( నవంబర్, 30)**

బీసీలు సర్పంచ్ లు కాకుండా అగ్రకులానికి చెందిన వారు బెదిరింపులకు గురి చేస్తూ దాడులు చేస్తు న్నారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలంలోని ఎల్లమ్మ గూడెం గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గమైన మామిడి నాగలక్ష్మి భర్త యాదగిరి యాదవ్ సర్పంచ్ గా పోటీ చేయవద్దని అగ్రకులానికి చెందిన కోమటిరెడ్డి అనుచరులు అయిన బోల్ల వెంకట్ రెడ్డి, ఉట్కూరి సందీప్ రెడ్డి అను వ్యక్తులు మా మీదే నామినేషన్ వేస్తావా అంటూ యాదగిరి యాదవ్ ని కిడ్నాప్ చేసి కత్తితో దాడి చేసి నోట్లో మూత్రం పోసి దారుణంగా కొట్టారని, కాంగ్రెస్ పార్టీ ఓ వైపు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అంటూ మరోవైపు బీసీ అభ్యర్థిని నామినేషన్ వేయనీయకుండా నోట్లో మూత్రం పోసి కొట్టడం దారుణమని, వెంటనే నిధింతులను కటినంగా శిక్షించాలని వేముల మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు.



## జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు





- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామక్రిష్ణ
- వడ్డెర్ల అభ్యున్నతి కోసం కృషి చేస్తా...

**తెలంగాణ పత్రిక, హైదారాబాద్, నవంబర్ 30:**

మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను శుక్రవారం జాతీయ అధ్యక్షులు జాతీయ వడ్డెర సంఘం పీట్ల శ్రీధర్ ఆధ్వర్యంలో అత్తాపూర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామక్రిష్ణ లు హాజరయ్యారు. అనంతరం ఆయన మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుమారు వంద మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు, బడుగ, బలహీన వర్గాలకు విద్యను అందిస్తూ అన్నిట్లో సమాన హక్కుల కోసం పోరాడిన పూలే ఆశయ సాధనలో అందరం కలిసి నడుద్దామన్నారు. భారత ప్రథమ సామాజికతత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని వడ్డెర సామాజిక వర్గం సమస్యలు,వారి అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ స్పందించారు. వడ్డెర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మరింత బలోపేతం చేస్తామని, స్థానికంగా ఉన్న వడ్డెర బస్తీల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. వడ్డెర సమాజం విద్య,ఉపాధి, సంక్షేమ పథకాల విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే అన్నారు. స్థానికంగా ఉన్న వడ్డెరల మౌలిక సదుపాయాల పరంగా అవసరమైన చర్యలను చేపడతామని భరోసా ఇచ్చారు. వడ్డెర్లను ఆర్థిక-సామాజికంగా మరింత బలపరిచే దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆదాయం, అంటరానితనం విముక్తి చేయటానికి కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వల్లేపు శివకుమార్, జాతీయ యువజన అధ్యక్షుడు వేముల భరత్, జాతీయ కోశాధికారి బత్తుల లక్ష్మి కాంతయ్య, జాతీయ ఉపాధ్యక్షుడు దండుగుల మైసయ్య, గ్రేటర్ అధ్యక్షుడు బోదాసు రవి, గ్రేటర్ మహిళ అధ్యక్షురాలు మక్కల ధనలక్ష్మి, జాతీయ కార్యదర్శి పల్లపు రమేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జెరుపటి రాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ముధంగుల ఆంజనేయులు, జెరిపాటి మధు, గోగుల రమేష్, గుంజ ఆంజనేయులు, లక్ష్మి నారాయణ, వల్లేపు గిరీష్, దండుగుల రామకృష్ణ, కోమీరే శ్రీనివాస్, వేముల యాదయ్య, పిట్ల ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా.

- మొగిలి పాక గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పులిపలుపుల రాములు గౌడ్ నామినేషన్ దాఖలు.

**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబరు 30.**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిపలుపుల రాములు గౌడ్ మీడియాతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామానికి కావాల్సిన మౌలిక వసతులు ఏర్పాటు చేపిస్తానని ప్రజలకు అందుబాటులో ఉంటానని గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తనకు మద్దతునిచ్చి ఆశీర్వదించ లని గ్రామానికి సేవ చేస్తూ కన్న ఊరు రుణాన్ని తీర్చుకుంటానని ఓటు వేసి మద్దతు ఇస్తూ ఆశీర్వదించాలని మీడియాతో ద్వారా కోరినారు.

## పంచకట్టు, ఓనీల వేడుకలో పరికిపల్లి



**నవంబర్ 30 కొణిజర్ల (తెలంగాణ పత్రిక)**

కొణిజర్ల మండలం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పెద్దమనగాల మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను, మర్రి గోపయ్య మనవరాలు, మనవడు త్రిష, రిషి ల ఓనీల పంచకట్టు వేడుకకు పరికపల్లి శ్రీను హాజరై నిండా నూరోళ్లు వర్ధిల్లాలని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని భవిష్యత్తులో ఎన్నో విజయాలు సాధించి స్థిరపడాలని చిరంజీవిలను ఆశీర్వదించారు

## ఆక్స్ఫర్డ్ పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయికి ఎంపిక

- అభినందించిన పాఠశాల యజమాన్యం

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 30**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ ప్రైవేట్ పాఠశాల విద్యార్థినిలు జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన (ఆర్ఎస్ బీవీపీ) 2025లో భాగంగా గణిత విభాగంలో వినోదభరిత మ్యాథ్స్ ( రీ క్రియేషనల్ మ్యాథ్స్) నందు జూనియర్ విభాగంలో యం. ఆర్తీ ,రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారు జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య సర్టిఫికెట్ అందజేసి అభినందించారు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ప్రధానోపాధ్యాయులు సంతోష్ రెడ్డి మాట్లాడు తూ రాష్ట స్థాయికి ఎంపిక కావటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర స్థాయిలోనూ రాణించాలని ఆకాక్షించారు ఈకార్యక్రమంలో చేపూరి కిషన్ ఛత్రబోయిన దేవరాజు పంతులవారి పద్మజ యాజమాన్యం నేవూరి కమలాకర్ రెడ్డి బచ్చు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి పుట్టిన రోజు వేడుకలలో పాల్గోన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**(తెలంగాణ పత్రిక నవంబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలోని ఆర్.కె.ఫంక్షన్ హాల్ నందు ఆవుల వెంకటరెడ్డి-రేణుక మనవడి మొదటి పుట్టిన రోజు వేడుకలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని,చిరంజీవి అద్విక్ రెడ్డి ని ఆశీర్వదించారు..

## పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొని ప్రవణ్యను ఆశీర్వదించిన తుళ్లూరి బ్రహ్మయ్య

**(తెలంగాణ పత్రిక నవంబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**



అశ్వాపురం: స్థానికంగా బొగిశెట్టి వెంకటేశ్వర్లు శ్రీలత దంపతుల కుమార్తె ప్రవణ్య పుష్పాలంకరణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నారిని ఆశీర్వదించడానికి బంధువు లు, స్నేహితులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య ప్రత్యేక అతిథిగా పాల్గొని చిన్నారి ప్రవణ్యను ఆశీర్వదించారు. చిన్నారి ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఎదగాలని ఆయన ఆశీస్సులు అందించారు. కార్యక్రమంలో శీనన్న సైన్యం మండల అధ్యక్షుడు ముత్తినేని వాసు, కాంగ్రెస్ మండల నాయకులు బానోత్ సదర్ లాల్, వలబోజు మురళీకృష్ణ,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ మల్లెం కరణ్ తదితరులు పాల్గొన్నారు.పుష్పాలంకరణ వేడుక పండగ వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.

## కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నపారి చంద్రశేఖర్



కూకట్‌పల్లి నవంబర్ 30 (తెలంగాణ పత్రిక)

కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నపారి చంద్రశేఖర్ అన్నారు. దీక్ష దివాస్ ను పురస్కరించుకొని మూసాపేట్ లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి నపారి చంద్రశేఖర్ క్షీరాభిషేకం చేసిన అనంతరం మాట్లాడుతూ, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కారణజన్ముడని, తన దీక్ష, పట్టుదలతో ఉద్యమం నడిపించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని చెప్పారు. తెలంగాణకు తొలి సీఎంగా రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో గననీయంగా అభివృద్ధి చేసి దేశంలో అగ్రస్థానంలో నిలిపారని కితాబిచ్చారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి అజయ్ రెడ్డి యార

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక (నవంబర్ 30)



కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను దృష్టిలో ఉంచుకుని భూపాల పల్లి నియోజకవర్గంలో మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల్లోని మొగుళ్ళ పల్లి, ఘనపూర్ - ములుగు, గోరి కొత్తపల్లి మరియు రేగొండ మండలాల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న సర్పంచ్ మరియు వార్డు మెంబర్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు అజయ్ రెడ్డి సూచన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది. రైతులకు అందిస్తున్న రైతు భరోసా, రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్న బియ్యం, విద్యార్థులకు అల్పాహారం మరియు మధ్యాహ్న భోజనం, రైతు రుణ మాఫీ, ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత కరెంటు, నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు, సన్న వడ్లకు 500 బోనస్ మరియు మహిలకు ఇస్తున్న వడ్డీ లేని రుణాలు మాత్రమే కాకుండా భవిష్యత్తులో ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేయడానికి సహకరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించాలి అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పలువురుని పరామర్శించిన కొండూరి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 30

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో వేషాల వెంకటి రామచంద్రం వారి తండ్రి రాజయ్య ఇటీవల మరణించగా ఆదివారం రోజున నఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు దశ దినకర్మలో పాల్గొని రాజయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చరు అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాపగారి శంకర్ గౌడ్ ఇటీవల అనారోగ్యానికి గురి కాగా వారిని పరామర్శించారు వారి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకట స్వామి గౌడ్ నాయకులు లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి సింగారపు నాగరాజు గౌడ్ పిట్ల బాబు ఈరిగి సందీప్ కొత్తపల్లి శ్రీనివాస్ రమేష్ దేవయ్య తదితరులు ఉన్నారు.

## అవినీతికి దూరంగా దోమకొండ సమస్యలు పరిష్కరిస్తా

కామారెడ్డి ,నవంబర్ 30, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ సర్పంచిగా పోటీ చేస్తున్న గర్దాన్ శేఖర్ అనే నేను అవినీతికి దూరంగా పైసా ఖర్చు లేకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. దోమకొండ పద్మశాలి సంఘం అధ్యక్షులుగా, వార్డు సభ్యునిగా, దోమకొండ వీడిసి ఉపాధ్యక్షుడిగా, దోమకొండ ప్రభుత్వ కాలేజీ ప్రెసిడెంట్‌గా పనిచేశాను. మురికి కాల్వ సమస్యలు, వీధిలైట్ల సమస్యలు, మంచినీటి సమస్యలు, పారిశుద్ధ్య సమస్యల పై చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ మూల సిద్ధాంతమైనఅవినీతి రహితంగా పేదలకు కార్మికుల అండగా ఉంటాను జనసేనపార్టీ మద్దతు ప్రకటించింది. ప్రజా సమస్యలు అవినీతి లేకుండా న్యాయబద్ధంగా పరిష్కారానికి కృషి చేస్తా అని ఆమె ఇచ్చారు.

# సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 30, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారికి ప్రాధాన్యత ఉంటుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సత్తా చాటాలని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం డిసిసి నూతన జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మాజీ రాజ్యసభ సభ్యులు 2. హనుమంతరావు, ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నూతన అధ్యక్షుని చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు పట్టణంలోని పాత బస్టాండ్ నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లాకు వచ్చిన మంత్రికి కాంగ్రెస్ నేతలు గజమాలతో ఘనస్వాగతం పలికారు.అనంతరం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరాలని స్పష్టం చేశారు. సిరిసిల్ల నేతన్నలకు గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన బిల్లులను చెల్లించామని, అంతేకాకుండా నేత కార్మికుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ మానసికంగా మాత్రమే బలహీన పడ్డదని, అన్ని జిల్లాల్లో కంటే సిరిసిల్లలోనే పార్టీ బలంగా ఉందన్నారు. నూతన అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ పై ఇప్పుడు ప్రధాన బాధ్యత ఉందని, అందరినీ కలుపుకొనిపోయి పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# “మంత్రిగారూ మమ్మల్ని కూడా ఒకసారి పట్టించుకోండి

- జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కేటాయింపు ఆలస్యం - పత్రికా వర్గాల ఆవేదన

హుస్నాబాద్ తెలంగాణ పత్రిక. 30



హుస్నాబాద్‌కు చెందిన స్థానిక పత్రికా ప్రతినిధులకు కేటాయించాల్సిన జర్నలిస్టుల నివేశ స్థలాల కేటాయింపు విషయం ఎనిమిది నెలలుగా పెండింగ్ లో ఉండటంపై జర్నలిస్టులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై మీడియా వర్గాలు తమ ఆవేదనను వెళ్లగక్కాయి.జర్నలిస్టుల తరఫున మనో చౌదరి సిద్దిపేట కలెక్టర్ కార్యాలయానికి సమర్పించిన ప్రొసీడింగ్ కాపీ ఉన్నప్పటికీ, అలాగే మంత్రి ఇచ్చిన జీవో కాపీ కూడా అందుబాటులో ఉన్నప్పటికీ, ఇప్పటి వరకు కేటాయింపు విషయంలో ఎటువంటి నిర్ణయం వెలువడకపోవడం పట్ల మీడియా వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మంత్రికి జర్నలిస్టుల విజ్ఞప్తి తమ ఆవేదనను తెలియజేస్తూ, హుస్నాబాద్ జర్నలిస్టులు ఒక ఉమ్మడి ప్రకటనను విడుదల చేశారు “మంత్రిగారూ మమ్మల్ని కూడా ఒకసారి పట్టించుకోండి. మనో చౌదరి గారు ఇచ్చిన మా ప్రొసీడింగ్ కాపీకి 8 నెలలు గడిచాయి. మీరు ఇచ్చిన జీవో కాపీని చూసినా, మాకు న్యాయం ఇంకా జరగలేదు. జర్నలిస్టులకు కూడా ఒక న్యాయం కావాలి. మా నివేశ స్థలాల కేటాయింపు విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని మేము వేడుకుంటున్నాము.” ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెచ్చే ప్రాంతీయ పత్రికా ప్రతినిధులకు ఈ విధమైన నిర్లక్ష్యం ఎదురవడం బాధాకరమని జర్నలిస్టులు వెల్లడించారు.ఈ అంశంపై అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి న్యాయం చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

# కవ్వాల్ ఆశ్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయునికి ఘన సన్మానం

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 30 :






మంచిర్యాల జిల్లా, జన్నారం మండలంలోని కవ్వాల్ గిరిజన బాలికల ఆశ్రమం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా సుదీర్ఘ కాలం సేవలందించి, పదవీ విరమణ పొందిన నాసాని రమేష్ చందర్ దంపతులను ఆదివారం హైదరాబాద్‌లో ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ పోచయ్య గారు, రమేష్ చందర్ దంపతులను శాలువా కప్పి, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. మచ్చలేని వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు: కమిషనర్ పోచయ్య ఈ సందర్భంగా కమిషనర్ పోచయ్య మాట్లాడుతూ, ఉద్యోగ రీత్యా నిస్వార్థ సేవలు అందించిన వారికి ప్రజల ఆదరణ ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. "నాసాని రమేష్ చందర్ గారు తమ ఉద్యోగ జీవితంలో మచ్చలేని వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో ఎంతో సున్నితంగా ఉంటూ, అధికారుల ఆదేశాలను పాటిస్తూ తమ విధులను చక్కగా నిర్వర్తించారు. అందుకే ఈరోజు ఇంతమంది ఆయన సన్మాన సభకు వచ్చారు,"అని ఆయన కొనియాడారు. కార్యక్రమానికి ప్రముఖులు హాజరు రమేష్ చందర్ గారి నిష్కళంకమైన సేవలకు నిదర్శనంగా, ఈ సన్మాన కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రమణమూర్తి, ఎంఈఓ విజయ్ కుమార్, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. నాసాని రమేష్ చందర్ దంపతులు పదవీ విరమణ తర్వాత కూడా సమాజ సేవలో చురుకుగా పాల్గొనాలని అతిథులు ఆకాంక్షించారు.

# షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన నాయకులు

కామారెడ్డి ,నవంబర్ 30, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాభిక్నూర్ మండల కేంద్రానికి చెందిన ఎన్నారై జ్ఞానప్రకాష్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి శంకర్, టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు డప్పు రవి, సొసైటీ డైరెక్టర్ డప్పు జ్యోతి, ఎమ్మార్పీఎస్ నాయకుడు సుధాకర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సొసైటీ డైరెక్టర్ ఉప్పరి సాయిలు గారు వారి పార్టీ ప్రాధమిక సభ్యత్వలకు రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది, కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికీ షబ్బీర్ అలీ గారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకుంటామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో భిక్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీంరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అందే దయాకర్ రెడ్డి, ఆలయ చైర్మన్ లింబాద్రి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేఖ తతిదారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

భిక్కనూరు, నవంబర్ 30 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )



కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రానికి చెందిన జ్ఞాన ప్రకాష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు డప్పు రవి, సొసైటీ డైరెక్టర్ డప్పు జ్యోతి, ఎమ్మార్పీఎస్ నాయకులు సుధాకర్, సొసైటీ డైరెక్టర్ ఉప్పరి సాయిలు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి ఈరోజు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు, ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీకి అధిక సంఖ్యలో చేరారని తెలియజేశారు, జరుగుతున్నటువంటి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయం సాధించాలని ఈ సందర్భంగా తెలిపారు, ఈ కార్యక్రమంలో భిక్కనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అందే దయాకర్ రెడ్డి, ఆలయ చైర్మన్ లింబాద్రి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బల్యాల సుదర్శన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బల్యాల రేఖ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థినిగా మందుల అరుణ

**– మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి దయాకర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిక**

(తెలంగాణ పత్రిక నవంబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం : మండలంలోని రాజారం గ్రామానికి చెందిన మహిళా నాయకురాలు మందుల అరుణ ఆదివారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి ఆమెకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వెంటనే రాజారం గ్రామంలో కాంగ్రెస్



పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థినిగా మందుల అరుణను ప్రకటిస్తున్నట్లు దయాకర్‌రెడ్డి వెల్లడించారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడానికి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అరుణ కృషి చేయాలని దయాకర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రంగాపురం వీరన్న, సామా శ్రీనివాస్ రెడ్డి, గుండాల మల్లయ్య, సామా నర్సిరెడ్డి, పేర్ల నాగయ్య, సామా రాజిరెడ్డి, హనుమంత రెడ్డి, మందుల చిరంజీవి, మందుల నాగయ్య, మందుల యల్లయ్య, మెట్టు మంగయ్య, మెట్టు వెంకన్న, గుండాల లింగయ్య, సామా శ్రీనివాస్ రెడ్డి, పేర్ల గంగయ్య, ఏనుగు చంద్రారెడ్డి, సామా మధుసూధన్ రెడ్డి, మందుల అశోక్, సామా చెన్నా రెడ్డి, మెట్టురవి, గుండాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వికాస్ కళాశాలలోని ఘనంగా ఎన్ సి సి దినోత్సవం

తెలంగాణ దినపత్రిక నవంబర్ 30 బోధన్ పట్టణం

బోధన్ పట్టణంలో విద్యా వికాస్ కళాశాల నందు ఎన్ సీ సీ. ఆఫీసర్స్ ఆధ్వర్యంలోని నవంబర్ ఫోర్త్ సండే రోజున ఎన్ సి సి. సెలబ్రేషన్ వేడుకను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ సి సి. అధికారి రవి పటేల్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ, ధైర్యం దేశభక్తి నాయకత్వం లక్షణాన్ని పెంపొందించడానికి విద్యార్థి దశలో ఎన్ సీ సీ ఎంతో గాను ఉపయోగమన్నారు. ఎన్ సి సి అనేది దేశంలోని అతిపెద్ద యూత్ ఆర్గనైజేషన్ అని, ఎన్ సి సి. భాగాన ఆర్మీ నావీ ఎయిర్ ఫోర్స్, ఎస్ డి, జే డి, జె డబ్ల్యూ , ఎస్ డబ్ల్యు, రకాల వింగ్స్ విభాగాలుగా పనిచేస్తున్నాయని అన్నారు. 1948 సంవత్స రంలోని హృదయ్ నాథ్ కుంజ్రు కమిటీ సిఫార్స్ నివేదిక





ప్రకారంఎన్ సి సి ఆర్గనైజేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ వేడుక లో ఎన్ సి సి.అధికారిని, శ్రీనివాస్ ను శాలువ తో ఘనంగా సన్మానించారు. ఉత్సవం జరుపు కునకు సహకరించిన విద్యార్థులకు, విద్యా వికాస్ కళాశాల కరస్పాండెన్స్ శ్రీనవాస్‌కు ఎన్ సి సి,అధికారి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి. అధికారి ఎస్ రవి పటేల్, విద్యా వికాస్ జూనియర్ కళాశాల కరస్పాండెన్స్ .శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్, రామకృష్ణ కృష్ణ మోహన్ వెంకటేష్ రవీందర్ రెడ్డి.ప్రమోద్, ఎన్ సి సి విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నాగులవంచ గ్రామ సర్పంచ్ పదవికి వైఎస్ ఆర్సీపీ అభ్యర్థిగా కంభం మౌనిక నామినేషన్

(తెలంగాణ పత్రిక నవంబర్ 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

నాగులవంచ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున కంభం మౌనిక (H/o కంభం నవీన్) ఈరోజు అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ వేయడం సందర్భంగా భారీగా గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు హాజరై ఆమెకు తమ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా అభ్యర్థి కంభం మౌనిక మాట్లాడుతూ, “మన డిప్యూటీ సీఎం వైఎస్ జగన్ పట్ల నాకు చిన్ననాటి నుంచే ఎంతో అభిమానం ఉంది. ఆ



అభిమానంతోనే సర్పంచ్‌గా పోటీ చేయాలని నిర్ణయించుకున్నాను. ప్రజల సేవ చేసే అవకాశం రావడం నాకు ఎంతో, సంతోషంగా ఉంది” అని తెలిపారు. భవిష్యత్తులో గ్రామ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు. “జగన్ చేపట్టిన సంక్షేమ పథకాల మాదిరిగా, గ్రామంలో మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడానికి కృషి చేస్తాను. శుద్ధి నీరు, పర్యావరణ పరిరక్షణ, రోడ్లు, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తాను”అని మౌనిక పేర్కొన్నారు. నామినేషన్ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, పార్టీ నాయకులు పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# 279వ వారం బాబాసాహేబ్ కు ఘన నివాళి

**– జ్ఞాన మాల సమర్పించిన జి.నాగరాజ బాబాసాహెబ్ నాలెడ్జ్ పార్క్ లో విశాల్ జన్మదిన వేడుక**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 30 తెలంగాణ పత్రిక

ఉప్పల్ జై భీమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి వారం ప్రపంచ మేదావికి మణి హారం కార్యక్రమంలో భాగంగా 279వ ఆదివారం ఉప్పల్లోని నాలెడ్జి పార్క్ లో గల బోదిసత్వ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంనకు జి. ఎన్.ఆర్. టీవీ చైర్మన్ జి.నాగరాజు జ్ఞాన పూల మాల వేశారు. దీంతోపాటు మాస్టర్ వి.విశాల్ తన జన్మదినాన్ని బాబాసాహెబ్ విగ్రహ వద్ద జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వజన కళా మండలి వ్యవస్థాపక అధ్యక్షులు మాస్టర్జీ హాజరైనారు కార్యక్రమంలో భాగంగా గోవా ఫిలిం ఫెస్టివల్ కు



ప్రతినిధిగా హాజరైనటువంటి మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ సభ్యులు, కళాకారుడు కళ్యాణ్ సాయి నీ మాస్టర్జీ చేతులమీదుగా ఘనంగా సన్మానించారు. దీంతోపాటు రామంతాపూర్ జ్ఞాన మాల నిర్వాహకులు వి.వెంకటేష్ పుత్రుడైన మాస్టర్ వి.విశాల్ తన జన్మ దినం సందర్భంగా కేక్ కటింగ్ చేసినారు. ఈ సందర్భంగా జై భీమ్ అసోసియేషన్ నేతలు కళ్యాణ్ సాయి విశాల్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సుందరంగా మాస్టర్జీ ప్రసంగిస్తూ గత 279 వారాలుగా ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగించటం అభినందనీయం అని అన్నారు. ఈ సందర్భంగా జి. ఎన్.ఆర్. టీవీ చైర్మన్ జి.నాగరాజు ఉప్పల్ జై భీమ్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధనకు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర బాలరాజు కోశాధికారి రాపోలు రవి ఉపాధ్యక్షులు ఏసురి బలపొచ్చయ్య, జై భీమ్ అసోసియేషన్ నేత నాగోల్ రమేష్, సాయి ప్రసాద్, రామంతాపూర్ జ్ఞాన మాల నిర్వాహకులు వి .వెంకటేష్, మాస్టర్ వి. విశాల్, లాలాపేట వెంకటేష్, సలహాదారు జొన్నపల్లి క్రాంతి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకు రాజీనామా పెద్ది సమక్షంలో బిఆర్ ఎస్ పార్టీలో చేరిక

నల్లబెల్లి నవంబర్ 30 తెలంగాణ పత్రిక

నందిగామ గ్రామం, నల్లబెల్లి మండలం నర్సంపేట నియోజకవర్గం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన నందిగామ యువకులు బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీతోనే యువతకు భవిష్యత్. పార్టీలో చేరినవారు. గుగులోతు ఉదయ్ కిరణ్, జూనూరీ వంశీ, జూనూరీ వినయ్,భూక్య హేమంత్ భూక్య మధుకర్,మూడు రమేష్, తేజావత్



రాకేష్, మూడు సంతోష్,పోరిక అనిల్, గుగులోతు పవన్, పోరికశోభన్,లావుడ్య బోసు,భూక్య రమేష్, తేజావత్ చంటి,భూక్య రాజేష్, ఇస్లావత్ పవన్, పోరిక వినోద్ కుమార్, నవీన్,మూడు ధనుష్,మూడు రాకేష్, భూక్య శ్రీరామ్ నాయక్, లకావత్ గణేష్, లకవత్ నగేష్, తేజావత్ అజయ్, వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నందిగామ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మూర్ఛ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి న్యూరో ఫిజీషియన్ డాక్టర్ అమృత్ రెడ్డి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లెక్కల విద్యసాగర్ రెడ్డి

నర్సంపేట నవంబర్ 30 తెలంగాణ పత్రిక



గ్రీన్ స్టార్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఈరోజు మూర్ఛ వ్యాధి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించి మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా న్యూరో ఫిజీషియన్ డాక్టర్ అమృత్ రెడ్డి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి , మాట్లాడుతూ రోగికి మూర్ఛ వ్యాధి వచ్చినప్పుడు దగ్గరలో ఎలాంటి వస్తువులు ఉంచకూడదు అని చేతిలో ఇనప వస్తువులు పెట్టకూడదని అన్నారు. రోగికి మూర్ఛ వచ్చినప్పుడు మెదడు తన కంట్రోల్ లో ఉండదని అలాంటి అప్పుడు ఆ వస్తువులతో తనకు హాని జరగవచ్చు కావున ఏలాంటి వస్తువులు దగ్గర ఉంచకూడదన్నారు. మూర్ఛ వచ్చి తను స్పృహలోకి వచ్చాక వెంటనే డాక్టర్ను సంప్రదించాలని సూచించారు. బిపి కోసం మందులు వాడుతున్న రోగి డాక్టర్ ను సంప్రదించకుండా బీపీ కంట్రోల్ లో ఉందని మాత్రలు వేసుకోవడం మానొద్దని అన్నారు. మూర్ఛ రోగి సమయానికి వైద్యం అందుకోలేకపోతే భవిష్యత్తులో జ్ఞాపకశక్తి మందగించడం నరాలు సచ్చుపడిపోవడం పక్షవాతం లాంటి జబ్బులకు గురవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సింధు హాస్పిటల్ డైరెక్టర్లు గోనే యువరాజు బిరం నాగిరెడ్డి అనంతగిరి రవి చారి పి ఆర్ ఓ లు రవి రెడ్డి బాలకృష్ణ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# 101 కిలో నెయ్యికి 51 వేల రూపాయలు అందజేసిన మాజీ సర్పంచ్ నర్సయ్య



కామారెడ్డి, నవంబర్ 30 ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

దేశ పర్యటనలో భాగంగా మహా కుంభమేళా ప్రయోగరాజ్ లోని ప్రయాగ్రాజ్ మఠం అగోరి మహారాజ్ సహా నలుగురు సాధువులు దేశ పర్యటన నిమిత్తం ఆదివారం కామారెడ్డి జిల్లా దోమకొండ లోని పర్యటనలో భాగంగా దోమకొండకు చెందిన మాజీ సర్పంచ్, మాజీ సిడిసి చైర్మన్ ఐరేణి నరసయ్య వారిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. వారికి తన స్వగృహంలో పండ్లు ఫలహారాలతో సత్కరించారు. నిత్య యజ్ఞం, హెూమం కోసం దేశ సంరక్షణతో పాటు దోమకొండ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ 101 కిలోల నెయ్యిని అందించేందుకు వారికి రూపాయలు 51 వేల రూపాయలు బహుకరించారు. ఐరేని నర్సయ్యతో పాటు ఆయన మాతృమూర్తి లక్ష్మి, ధర్మపత్ని పూజా, దోమకొండ గ్రామ ప్రజలకు సాధువుల ఆశీర్వాదాలు అందజేశారు.దోమకొండ గ్రామస్తులు ఐరేణి నరసయ్య ఇంటికి తండోప తండాలుగా చేరుకొని సాధువుల నుంచి ఆశీర్వాదాలు పొందారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామి, పుట్టినరోజు వేడుకలు.



మందమర్రి టౌన్ నవంబర్ 30 (తెలంగాణ పత్రిక)

మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు గాంధీ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి ఎండీ, జావిద్ ఖాన్, ఆధ్వర్యంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం, వివేక్ వెంకటస్వామి, జన్మదిన సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తి ప్రజలు కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేముల శ్రీనివాస్, అన్నం మధుకర్, అలువాల వెంకటేష్, గాదె రాజు, మహేష్, అంకం కొమురయ్య, వేముల రాజేశం, పిల్లి మల్లయ్య, మూడేళ్ళ రాజయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 30 తెలంగాణ పత్రిక

ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం శ్రీ గిరిధారి కూచిపూడి డాన్స్ అకాడమీ గురువు కుమారి శ్రీలత శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది.లలిత హారతి వినాయక కౌతం, శ్లోకాంజలి, గరుడగమనా , అదిగో భద్రాద్రి, జనుత శబ్దం, కల్యాణ రామ, స్వాగతం కృష్ణ, నమో నరసింహ, జగడపు జాజర, బ్రహ్మాంజలి అంశాలను నీవంశీ, మనస్వి, నిత్య, సహస్ర, దీక్షిత, యోచన, తాన్విక, మహాశ్రీ, భూవాన్యా, వర్ష శ్రీ , దేవి రెడ్డి, యాషిక మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.

# నామినేషన్ల పర్వం ప్రారంభం

నార్సింగి నవంబర్ 30 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల పర్వం ఆదివారం ప్రారంభమైంది. రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లు ఎంపీడీవో కార్యాలయంలో కొనసాగుతున్నాయి. మండలంలో 09 సర్పంచ్ స్థానాల కు మొదటిరోజు 03 నామినేషన్లు వచ్చాయి. మండలంలోని 80 వార్డు మెంబర్ల స్థానాలకు మొదటి రోజు 12 వార్డు మెంబర్ నామినేషన్లు వచ్చినట్టు ఎంపీడీవో ప్రీతి రెడ్డి తెలిపారు. మండలంలోని ప్రజల సౌకర్యార్థం ఐదు కేంద్రాలలో 09 గ్రామ పంచాయతీల సర్పంచు వార్డు సభ్యుల నామినేషన్లు స్వీకరించడానికి ఏర్పాట్లు చేశామని అన్నారు. మండలంలో కేంద్రాల వద్ద ఎలాంటి అవంచనీయా సంఘటనలు జరగకుండా పోలీస్‌లు బందోబస్తు ఏర్పాటు చేశారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## వెఫ్రేన్ ( ఆన్ ఆర్ట్ , ఫ్రేమింగ్ గ్యాలరీ) నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 30 తెలంగాణ పత్రిక

మల్కాజ్ గిరి నియోజకవర్గ పరిధిలోని డిఫెన్స్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన వెఫ్రేన్ ( ఆన్ ఆర్ట్ ఫ్రేమింగ్ గ్యాలరీ) నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భం గా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. మంచి ఫోటో గ్యాలరీ నీ అందరికీ సరసమైన ధరలకు ప్రజలకు అందించాలి అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కొండ పోచమ్మ దేవాలయం ఆలయ కమిటీ మాజీ చైర్మెన్ ఉపేందర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ కాప్రా అధ్యక్షుడు నవీన్ గౌడ్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షడు మహేష్ గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారిని కురుమ సంఘం కుషాయిగూడ నేతలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 30 తెలంగాణ పత్రిక

సైనిక్ పూరిలోని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన కురుమ సంఘం కుషాయిగూడ నేతలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ డివిజన్ అధ్యక్షుడు మహేష్ గౌడ్ సంఘం అధ్యక్షుడు కాకల్ల వెంకటేశం ప్రధాన కార్యదర్శి బింగి అయ్యల్లం కోశాధికారి బైరాకృష్ణ కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## " నియోజకవర్గ అభివృద్ధే మా ధ్యేయం"

- బి ఆర్ ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 30:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని వసంత్ విహార్ కాలనీలో సుమారు 35 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ, ప్రజా సంక్షేమం మరియు మౌలిక వసతుల అభివృద్ధి ద్వారానే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. గత పన్నెండేళ్లలో కోట్ల రూపాయలు ఖర్చు చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపామని, రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవేందర్ బాబు, ఉపాధ్యక్షుడు రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వేణు, సభ్యులు మానస్, శ్రీధర్, అరుణ్, నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, మాధవ్ రెడ్డి, కుంట వేణు, శ్రీకాంత్, విజయ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# వీలైనన్ని ఎక్కువ గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చేయండి

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక (నవంబర్, 30):

సర్పంచ్ ఎన్నికల్లో శాయంపేట మండలంలో వీలైనన్ని ఎక్కువ గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. ఈరోజు ఆదివారం సాయంత్రం భూపాలపల్లి నియోజక వర్గం శాయంపేట మండల కేంద్రంలోని ఎస్ వీ కే కే వేడుకల మందిరంలో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల



ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులతో జరిగిన సమావేశంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాంగ్రెస్ శ్రేణులకు పలు సూచనలు చేశారు. అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించుకోవాలని, వీలైనన్ని ఎక్కువ గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చూసుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు వచ్చిన గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కడైనా ఆర్థికంగా బలహీనంగా ఉంటే, ఆ గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు ఆ అభ్యర్థి విజయానికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లో లేనప్పుడు పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచిన కార్యకర్తలను, నాయకులను సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టుకుని గెలిపించుకుని రావాలని పిలుపు నిచ్చారు.

# సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుంది ప్రభుత్వ సలహాదారు షబ్బీర్

కామారెడ్డి, నవంబర్ 30,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి నియోజకవర్గంలో సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయడంకా మోగిస్తుందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆశాభావం వ్యక్తం చేశారు. రెండేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి విడత సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ శనివారంతో ముగిసిందని, కొన్ని చోట్ల సర్వర్ సమస్యలతో ఇంకా నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుందన్నారు. ఈ ఎన్నికల్లో



కాంగ్రెస్ మద్దతుదారులు 80-90 శాతం గెలిచే అవకాశం ఉందన్నారు. కొన్ని పార్టీలకు అభ్యర్థులు దొరకడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ చేసిన అభివృద్దే ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా కనిపించ బోతుందని తెలిపారు. 13 ఏళ్లుగా కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని తాము అధికారంలోకి వచ్చాక ఇచ్చామ న్నారు. రూ. 6 వేల చొప్పున రైతు భరోసా ఇచ్చామని, ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మళ్లీ రైతు భరోసా వేస్తామన్నారు. నియజకవర్గంలో 3,600 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయితే మూడు వేల ఇళ్ల పనులు మొదలయ్యాయని తెలిపారు. మరో 600 కొన్ని సమస్యలతో మొదలు కాలేదని తెలిపారు. గ్రామాల్లో ఇళ్ల నిర్మాణానికి ఇబ్బంది లేదని, అర్బన్లో స్థలం లేక ఇబ్బంది అవుతోందన్నారు. మరో మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, కాంగ్రెస్ మద్దతు దారులకు ఓటు వేసి గెలిపించాలని షబ్బీర్ అలీ కోరారు.

# నేడు ప్రపంచ ఎయిడ్స్ దినో త్సవం ,నివారణ కాదు నిర్మూలన ముఖ్యం

- కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి నవంబర్ 30(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిది)

ప్రతి సంత్సరం డిసెంబర్ 1న ఎయిడ్స్ డే గాజరుపుకుంటరు. ఎయిడ్స్ వ్యాధి పై సమాజం లో ఉన్న అపోహలను తొలిగిం చడం దీని ఉద్దేశ్యం వ్యాధి పై ఉన్న అపోహలను తొలిగించి, నివారణ పట్ల ప్రజల్లో అవగాహ న పెంపొందించడం బాధి తుల కు మద్దతు ఇవ్వడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యాలు హ్యూమన్ ఇమ్యునో డీపీసేన్స్ సింర్డ్రో మ్ అనే తీవ్రమైన దశకు దారి తీస్తుంది. ఎయిడ్స్ గురించి అపోహలు ఎక్కువ ఉండడంతో బాధితులు సామాజిక వివక్ష కు గురి అవుతున్నారు అందుకే ఈ దినాన్ని" జ్ఞానం-అవగాహన-కరుణ అనే సందేశాలతో




ప్రపంచం పాటిస్తుంది. ఎయిడ్స్ వ్యాప్తి మార్గాలు రక్త మా ర్పిడి ద్వారా, రక్షణ లేని శారీరక సంబంధాల ద్వారా, కలిషిత సూదులు, ఇంజక్షన్ద్వారా, గర్భిణీ తల్లిలో నుంచి శిశువుకు చేరుతుంది.ఎయిడ్స్ వ్యాప్తి చెందని మార్గాలు. చేతులు కలపడం,ఆహారం పంచుకోవ డం,దగ్గర కూర్చోవడం,దోమ కాట్లు ఈ విషయాల్లో ప్రజల్లో అవగాహన పెంచడం చాలా ముఖ్యంవ్యాధి నివారణ కోసం తీడుకోవాల్సిన చర్యలురక్షణ తో శరీర క సంబంధాలు కలగ డం, రక్తాన్ని తప్పనిసరిగా పరి రక్షించిన తరువాతే ఉపయోగించడం, ఒకసారి వినియోగించే సూదులు మాత్రమె ఉపయో గించడం,సమాజంలో అపోహ లు తొలిగించి బాధితులను అధరించడం సామాజిక బాధ్యతఎయిడ్స్ బాధితులు మన సమాజంలో భాగం వారి ని దూరం పెట్టడం కంటే వారికి ఆదరణ అవగాహన వైద్యసహా యం అందించడం మనందరి బాధ్యత.

# గణపవరం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పిడమర్తి జానమ్మ బుచ్చాలు.

కోదాడ : నవంబర్ 30 (తెలంగాణ పత్రిక)

వినామస్ గా గణపవరం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పిడమర్తి జానమ్మ బుచ్చాలు ను కోదాడ మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామి రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నియమిం చడం జరిగింది. ఈ సందర్భంగా అభ్యర్థి జానమ్మ బుచ్చాలు మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని. గ్రామ ప్రజలు పెద్ద మనసుతో ఓటు వేసి గెలిపించాలని కోరుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాబిశెట్టి నాగప్రసాద్, దేవాలయ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి, దేవాలయం మాజీ చైర్మన్ ఇర్ల నారప్ప రెడ్డి, గోపిరెడ్డి,కాసాని శ్రీను, పబ్బిశెట్టి సత్యం, గురువయ్య, సంపటూరు రామారావు, కొండ నరసరావు, పుల్లా



రావు, రంజిత్, ఎల్లా శశివర్ధన్ రెడ్డి, గూడు వెంకటేశ్వర్లు, కొండ చెన్నై, లక్ష్మయ్య, సాయిని సీతయ్య, కొత్త ముక్కుల గోపయ్య, చంద్రశేఖర్, మేస్త్రి వెంకటేశ్వర్లు, కందుకూరి వెంకటేశ్వర్లు, పిడమర్తి



తిరపయ్య, వీరేష్, కందుకూరు మౌనిక, త్రివేణి, పెడమర్తి మహేష్, కందుకూరి వెంకట్రావు, కందుకూరు శ్రీకాంత్, పాముల సందీప్, పెడమర్తి వీరబాబు,మీసాల వెంకటేశ్వర్లు, పెడమర్తి వెంకట్రావు కందుకూరి శ్రీహరి తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.

# నేడే గీత జయంతి కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య







కామారెడ్డి నవంబర్ 30,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి).

మార్గశిర శుక్ల పక్ష ఏకాదశి 'గీతాజయంతి'గాపాటించబడుతుంది. ఈరోజునే కురుక్షేత్ర సంగ్రామ సందర్భంగా కృష్ణ భగవానుడు అర్జునుడికి గీతో పదేశం చేశాడు. ఈ భగవద్గీత మోక్ష ప్రాప్తికి సాధనం గనుకే గీతా జయంతికెంతో పవిత్రత, శత్రువుతో పోరాడమని, తన విధ్యుక్తధర్మాన్నినిర్వర్తించమనీ భగవానుని ఆదేశం. ఈ పర్వ దినాన్ని 'మోక్షదా ఏకాదశి' అనీ అంటారు.గీతా పఠనం ద్వారా జన్మ రాహిత్యం లభి స్తుందని కూడా పెద్దలంటారు. గీతాచార్యుని బోధశిరోధార్యం 'గీతా'ప్రకారంమానవుడుమహా భావుడు, అమరుడు, అనంత శక్తి భాండారం వంటివాడు. 'భగ వద్గీత' ప్రాముఖ్యాన్నివివరిస్తూ ఒక పర్యాయంమహాత్మాగాంధి ఇలా ప్రవచించాడు"నా ఆలో చనా ద్వారా నేను ఏదయినా సమస్యను పరిష్కరించ లేక పోతే, స్ఫూర్తికోసం గీతను ఆశ్రయిస్తాను. గీతోప దేశ సారం. "కర్మణ్యేవాధి కారస్తే, మాఫలేషుకథాచన"అంటే దానిఅర్థం-కర్మ ఆచరించు, కానీ దాని ఫలం గురించి ఆశించకు. పూజా విధా నంఒక పూలహారం, ఒకదీపం, మిఠాయిలతో తయారైన ప్రసాదం!-ఇవీ పూజా సామగ్రి. గీతను పూజించాక, గీతా పఠ నం, హారతి ఇవ్వడం జరు గుతాయి. అసలు ఈ పండుగ ఉద్దేశం - గీత సిద్ధాంతాలు, ఉపదేశాలు,ఆత్మానుభవంలోకి తెచ్చుకుని, జీవితాన్ని ఆ ప్రకారం తీర్చిదిద్దుకోవాలి, అదే 'భగద్గీత' కు నిజమైన ఆరాధన.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# పీహెచ్డీ పట్టా పొందిన జై రామ్ భోగ

**నర్సంపేట నవంబర్ 30 తెలంగాణ పత్రిక**

నర్సంపేటకు చెందిన జయరాం బోగా తండ్రి బోగా వీరయ్య , సరోజన – గార్లకుమారుడు ఈనెల 29–న చెన్నైలోని వెల్లి టెక్ రంగా రాజన్ డాక్టర్ సగున్తల ఆర్ అండ్ బి ఇన్స్టిట్యూట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 15వ కాన్వొకేషన్ సభలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో పిహెచ్.డి డిగ్రీ పొందారు. జయరాం బోగా "వైర్లెస్ బాడీ ఏరియా నెట్వర్క్ ఉపయోగించి హ్యూమన్ ఆక్టివిటీ రికగ్నిషన్ విధానాల అన్వేషణ" అనే ప్రముఖ అంశంపై విలువైన పరిశోధన చేపట్టారు. ఈ పరిశోధనను ఆయనకు మార్గ



దర్శకుడైన డా. వి. దిలీప్ కుమార్ (ప్రొఫెసర్, డీన్, సోషల్ ఆప్ కాంపిటీషన్ పర్యవేక్షణలో విజయవంతంగా పూర్తి చేశారు. తన పరిశోధనలో ఆధునిక సాంకేతికత, మానవ శరీర చలనాలను గుర్తించే నూతన అల్గోరిథమ్స్, వేరబుల్ సెన్సార్ టెక్నాలజీ వంటి విభాగాల్లో చేసిన లోతైన అధ్యయనం విశ్వ విద్యాలయ వర్గాలు ఎంతో ప్రశంసించాయి. కాన్వొకేషన్ వేదికపై విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు జయరాం బోగా కి పిహెచ్.డి పట్టాను అందజేశారు. కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరై ఆయన విజయక్షణాలను పంచుకున్నారు. ఈ గొప్ప విజయంతో నర్సంపేట ప్రాంతం గర్వపడుతోంది. స్నేహితులు, బంధువులు, గురువులు, శ్రేయోభిలాషులు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నారు. జయరాం బోగా భవిష్యత్ పరిశోధన ప్రస్థానంలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలి

**– నామినేషన్ కేంద్రాల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**కోదాడ : నవంబర్ 30 (తెలంగాణ పత్రిక)**

ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు.సూర్యాపేట మండలం ఇమాంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.తదుపరి మునగాల,నడిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన రెండో విడత గ్రామపంచాయతీ



సర్పంచులు, వార్డు మెంబర్ల ఎన్నికల నిమిత్తం నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆదివారం కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెన్ పహాడ్,చివ్వేంల, మోతే, మునగాల, నడిగూడెం, కోదాడ, చిలుకూరు, అనంతగిరి మండలాల్లోని 181 గ్రామపంచాయతీలు, 1,628 వార్డు సభ్యుల కోసం నేటి నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు 49 నామినేషన్ కేంద్రాల్లో రెండో విడత నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని తెలిపారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారని పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికలు పూర్తిగా పారదర్శకంగా,నిష్పక్షపాతంగా జరిగేలా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమన్వయంతో సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంపిడిఓలు బాలకృష్ణ, రమేష్ దీన్‌దయాల్,మాల్సూర్ నాయక్, ఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# 1000 కోట్లతో నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధి దొంతి

**– కాంగ్రెస్ కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలి.**

**– ప్రజా సంక్షేమానికి కట్టుబడిన కాంగ్రెస్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**నర్సంపేట నవంబర్ 30 తెలంగాణ పత్రిక**

నెక్కొండ, చెన్నారావుపేట మండలాలలో ఏర్పాటు చేసిన మండల స్థాయి సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల అభ్యర్థుల ఎంపికను గ్రామ పెద్దలు,స్థానిక నాయకులు కలిసి చర్చించి ఖరారు చేయాలి. ఎక్కువ మంది పోటీ దారులు ఉన్నా,అందరినీ కూర్చోబెట్టి గ్రామాభివృద్ధి



సామర్థ్యం, ప్రజల ఆశీస్సులు,రిజర్వేషన్‌లను పరిగణలోకి తీసుకుని ఉత్తమ అభ్యర్థిని సర్పంచ్‌గా ఖరారు చేయండి.అదే విధంగా డిసెంబర్ 5న నర్సంపేటకు సీఎం రేవంత్ రెడ్డి విచ్చేయనున్నారని,సీఎం పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.నర్సంపేట నుండి వరంగల్ వరకు 4 లైన్ల రహదారికి మెడికల్ కాలేజీ బిల్డింగ్,ఇంటిగ్రేటెడ్ స్కూల్ బిల్డింగ్ నిర్మాణం శంకుస్థాపన, చేయనున్నారని వీటితో పాటు పాఖాల చెరువు ఆయకట్టు మరమ్మత్తులు కాలువల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేస్తారని అన్నారు. గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయం కొరకు మండలాల వారీగా ఇంచార్జీలను కూడా నియమించామని,అందరూ సమిష్టిగా ఉండి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్నికల నామినేషన్ కు పటిష్ట బందోబస్తు

**– రేపాల గ్రామంలో నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్**

**– సమస్యాత్మక గ్రామాల చరిత్ర మారాలి. ప్రశాంత గ్రామాలుగా మారాలి**

**మునగాల : నవంబర్ 30 (తెలంగాణ పత్రిక)**

రెండో విడతలో జరగనున్న సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఆదివారం నుండి నామినేషన్లు వేస్తున్న మునగాల మండల పరిధి రేపాల గ్రామంలో నామినేషన్ కేంద్రాలను జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ పరిశీలించారు. ఎన్నికలకు ఐదు అంచల పోలీసు భద్రత ఉండాలని సంబంధిత అధికారులు ఈ సందర్భంగా ఆదేశించారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధి ఆంక్షలు అమలు చేయాలని అనుమతులు ఉన్న వ్యక్తులను మాత్రమే లోపలికి



పంపించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద పౌరులు గుంపుల చేరకుండా నిషేధ ఆజ్ఞలు ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని గ్రామాలలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గెలుపు ఓటములు సహజమని అందరూ ఒకే గ్రామం వారు కాబట్టి గొడవలు పెట్టుకోవద్దు అని అన్నారు. సత్ప్రవర్తన





కోసం గతంలో నేరాలకు పాల్పడిన వారిని సమస్యలు సృష్టించే వారిని ముందస్తుగా బైండోవర్ చేస్తున్నామని అన్నారు, బైండవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే 2 లక్షల నుండి 5 లక్షల వరకు పూచ్చికత్తు నగదు చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్





**నర్సంపేట నవంబర్ 30 తెలంగాణ పత్రిక**

నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి యువతకు ఎల్లప్పుడు రాజకీయంగా అండగా నిలుస్తూ యువతను ముందుకు నడిపే జననేత పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో మైసంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నేడు ముద్దునూరు గ్రామపంచాయతీలో నామినేషన్ దాఖలు చేసిన నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్ ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లగౌడ్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇజ్జగిరి దిలీప్ కుమార్, సామల కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

## జాతీయ అవార్డు గ్రహీత నాగేశ్వరరావు ఘన సన్మానం నల్లగొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు కైలాష్ నేత



**మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 30:(తెలంగాణ పత్రిక):–**

ఇటీవల పత్రిక రంగంలో చేసిన సేవలకు గాను జాతీయ అవార్డు పొందిన మిర్యాలగూడకు చెందిన పుట్ల నాగేశ్వర్ రావు కు,పున్న కైలాస్ నేత డీసీసీ నల్గొండ జిల్లా అధ్యక్షులు నిడమనూరులో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫొటో గ్రాఫర్ గా నాగేశ్వర్ రావు పత్రిక రంగంలో ప్రవేశించి జాతీయ స్థాయి అవార్డ్ స్వీకరించే స్థాయికి ఎదిగడం హర్షించదగిందన్నారు. నాగేశ్వర్ రావు భవిష్యత్ లో ఉన్నత స్థాయి కి ఎదిగి మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాక్షించారు. కార్యక్రమములో, యూత్ కాంగ్రెస్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లపు రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ అంకతీ సత్యం, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మృత్యుంజయుం



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 30**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన వేషాల రాజయ్య బట్టు మోహన్ రాజు వెన్ను నాగేందర్ ఇటీవల మరణించగా ఆదివారం రోజున వారి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు సీనియర్ నాయకులు కటకం మృత్యుంజయం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి అండదండగా తోడ్పడుతుందని కుటుంబాలకు మనో ధైర్యాన్ని కల్పిస్తూ ఓదార్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం మండల అధ్యక్షులు హమీద్ సోషల్ మీడియా శంకర్ బంగ్లా రాజుగౌడ్ లక్కం నాంపల్లి మాజీ సర్పంచ్ అక్కపెల్లి బాలయ్య యువజన నాయకులు దేశెట్టి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల చెరువులో ఎస్.టి.పి ప్లాంట్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే కృష్ణారావు

**కూకట్‌పల్లి నవంబర్ 30 (తెలంగాణ పత్రిక)**



కూకట్‌పల్లి నల్ల చెరువు అభివృద్ధి పనులు చేపట్టిన ముఖ్యమంత్రి, హైడ్రా అధికారుల కు బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం చెరువును పరిశీలించిన ఆయన మాట్లాడుతూ, చెరువు పరిసర రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, బాధితులకు నష్ట పరిహారం తప్పకుండా అందించేలా కృషి చేస్తానని వెల్లడించారు. నల్లచెరువులో ఎస్.టి.పి ప్లాంట్ నిర్మాణం కొరకు ఇప్పటికే నిధులు మంజూరు చేశాం అని, పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. చెరువు పరిరక్షణకి సంబంధించి 2 ఏళ్లు మాత్రమే హైడ్రా హయాంలో ఉంటుంది అని వార్తలు వస్తున్నాయి అని, అనంతరం టేక్ ఓవర్ చేసే వాళ్ళు కూడా పరిరక్షణ చేయాలన్నారు. కూకట్ పల్లిలో ట్రక్ పార్క్ భూమిని రాష్ట్ర ప్రభుత్వం వేలం వేస్తున్నట్లుగా వస్తున్న వార్తలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వెల్లడించిన ఎమ్మెల్యే కృష్ణారావు ఆ భూమిని ప్రజా ప్రయోజనాల కోసం 5 ఎకరాలో క్రికెట్ స్టేడియంతో పార్క్ అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మందడి శ్రీనివాసరావు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## భిక్కనూరు గ్రామపంచాయతీ 12వ వార్డు ఏకగ్రీవం.

**భిక్కనూరు, నవంబర్ 30 ( తెలంగాణ పత్రిక మండలం ప్రతినిధి )**

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలో గల స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 12వ వార్డు సరుగు దీప సందీప్ వార్డు సభ్యురాలుగా (ఎనమిస్) ఏకగ్రీవంగా ఏన్నిక కావడంతో, టిపిసిసి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారి నివాసంలో కలవగా, మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానం చేయడం జరిగింది, చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ వార్డు సభ్యులు, సర్పంచులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతుంది అని ప్రభుత్వ అభివృద్ధినీ చూసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో సరుగు చైతన్య, గుండె బాబు, బత్తుల నితిన్, బత్తుల నవీన్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్


## పాలమాకుల్లో సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన కోటేశ్వర్ గౌడ్.

- నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జిల్ల పల్లి నరేందర్.

రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 30 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాలమాకుల గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా శనివారం నాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోటేశ్వర్ గౌడ్ గ్రామస్తులతో కలిసి భారీగా ర్యాలీ నిర్వహించి నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి దాఖలు చేశారు. గ్రామ ప్రజలంతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సేవే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న కోటేశ్వర్ గౌడ్ గెలుపు పై ధీమా వ్యక్తం పరిచారు. పాలమాకుల సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన కోటేశ్వర్ గౌడ్ గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించాడు గ్రామంలో మంచి పేరు గాంచిన వ్యక్తిగా ఎదిగాడు. పాలమాకుల గ్రామ ప్రజలు తనని ఆశీర్వదిస్తే గ్రామాన్ని అభివృద్ధి పరిచి మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దు తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## నామినేషన్ పరిశీలన పత్రాల సెంటర్లను పరిశీలించిన ఎంపీడీవో



పినపాక, నవంబర్ 30(తెలంగాణ పత్రిక)

తొలి విడత నామినేషన్ల ఘట్టం ముగియడంతో ఆదివారం జరుగుతున్న నామినేషన్ పత్రాల పరిశీలనను (Scrutiny) పినపాక ఎంపీడీవో సంకీర్త్ పరిశీలించారు. మండలంలో ఆరు నామినేషన్ ఆయన పరిశీలించారు. సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేశారు. గ్రామాల్లో సర్పంచ్ గా, వార్డు సభ్యుడిగా చక్రం తిప్పాలని కలలు కంటున్న ఆశావహుల భవితవ్యం ఈ ఒక్క రోజుతో తేలిపోనుంది. చిన్న పొరపాటు దొర్లినా, సంతకం తేడా వచ్చినా నామినేషన్ చెత్తబుట్ట దాకలవుతుంది. పూర్తిస్థాయిలో దరఖాస్తుల ను ఎన్నికల అధికారులు పరిశీలిస్తున్నారు.

## మండలంలోని నామినేషన్ సెంటర్స్ ను పరిశీలించిన ఎంపీడీవో, ఎస్సై

- నామినేషన్ సెంటర్లో పని చేస్తున్న సిబ్బందికి పలు సూచనలు



అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 30, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండలంలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మండలంలో 10 నామినేషన్ కేంద్రాల ను ఏర్పాటు చేయడం జరిగింది దానిలో భాగంగా ఆదివారం స్థానిక ఎంపీడీవో రవీంద్రారెడ్డి, స్థానిక మండల ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ఎన్నికల నామినేషన్ కోసం ఏర్పాటుచేసిన 10 సెంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ సెంటర్లో పనిచేస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. తదనంతరం ఎస్సై సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియను ప్రశాంతంగా పూర్తి చేయాలని చెప్పడం జరిగింది.

## వార్త రిపోర్టర్ ను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి గంట




ఓదెల నవంబర్ 30 (తెలంగాణ పత్రిక)

ఓదెల వార్త పత్రిక రిపోర్టర్ చెరుకు శంకరయ్య కుమారుడు చెరుకు గణేష్ ఇటీవల మృతి చెందడంతో విషయం తెలుసుకొని వార్త పత్రిక రిపోర్టర్ శంకరయ్యను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి గంట రాములు ఈ సందర్భంగా మృతి చెందిన గణేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి తండ్రికి మనోధైర్యాన్ని కల్పించాడు ఈ కార్యక్రమంలో బుద్దే పోశెట్టి చింతం వెంకటస్వామి బోయ సదానందం పోలోజు రమేష్ తోపాటు శర్కు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సిని వెంటనే ప్రకటించాలి

- ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలి.
- పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి.
- టి ఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు డిమాండ్.

పినపాక, నవంబర్ 30(తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 12 వ మండల మహాసభ మండల ప్రధాన కార్యదర్శి బి రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో ముఖ్య అతిథులుగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. రాజు ,జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగులకు మెరుగైన పిఆర్సి వెంటనే ప్రకటిం చాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు చెందిన అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయు లను టెట్ నుండి మినహాయించాలని , ఉపాధ్యాయు లకు రావలసిన పెండింగ్ డిఏ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మండల మహాసభ లో సంవత్సర కాలంగా జరిగిన కార్యకలాపాల నివేదికను ప్రధాన కార్యదర్శి బి.రాంబాబు ప్రవేశపెట్ట గా ప్రతినిధులు చర్చించి ఆమోదించారు. అనంతరం పినపాక మండల శాఖకు సంబంధించి ఎన్నిక జరిగింది. ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి ఎస్ కె. పాషా వ్యవహరించారు.టీ ఎస్ యుటిఎఫ్ పినపాక మండల నూతన కమిటీ మండల అధ్యక్షులు గా పిబాబురావు, ప్రధాన కార్యదర్శిగా బి .కాంతా రావు, ఉపాధ్యక్షులుగా కె. కేశవరావు, సి హెచ్. మంగతాయి, కోశాధికారిగా మోహన్ కుమార్,



మహిళా కన్వీనర్ గా ఎస్. కనక లక్ష్మి, ఆడిటర్ గా యన్. సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# విజయవంతంగా రాధా హాస్పిటల్స్ వైద్య శిబిరం

- ఉచితంగా వైద్య పరీక్షలు మందులు పంపిణీ.
- మెరుగైన సేవలందించడమే లక్ష్యం, వైద్యులు డాక్టర్ మార్తి సాయి మహన్ యాదవ్ డాక్టర్ ఆలీనా శాంతి,

మణుగూరు నవంబర్ 30, తెలంగాణ పత్రిక.

మాంటిసోరి పాఠశాలలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఆదివారం సిఎస్బి బ్యాంక్ సహకారంతో భద్రాచలం పట్టణానికి చెందిన రాధా హాస్పటల్ యాజమాన్యం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది. ఈ మెగా హెల్త్ క్యాంపులో డాక్టర్ సాయి మోహన్ యాదవ్, ఎండి జనరల్ ఫిజీషియన్, డాక్టర్ ఆలిన శాంతి గైనకాలజిస్ట్ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరంలో దాదాపు 300 మంది బిపి,షుగర్,



థైరాయిడ్, వంటి జబ్బులకు సంబంధించి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. భద్రాచలం పట్టణంలో కొత్తగా రాధా హాస్పటల్ ప్రారంభించిన నాటి నుండి ప్రజల ఆదర అభిమానులను పొందారు. ఈ వైద్య శిబిరాన్ని మణుగూరు పట్టణానికి చెందిన



ఎక్సెలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ యాజమాన్యని యూసఫ్ షరీఫ్, మణుగూరు ఆంధ్ర ప్రభ పిసి ఇంచార్జ్ టి వై జెఏజిల్లా అధ్యక్షులు మార్తి శ్రీనివాసరావు, భద్రాచలం అబ్రహం రాజేష్ సి ఎస్ బి బ్యాంక్ మేనేజర్,వారి సిబ్బంది మరియు రాధ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మృతి ఏరియా ఆసుపత్రిలో ఘటన

- న్యాయం చేయాలంటున్న బాధితుడు.

పినపాక ఆర్ సి,, నవంబర్ 30(తెలంగాణ పత్రిక)

వైద్యుల నిర్లక్ష్యానికి ఓ పసికందు మృతి చెందిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని, మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చోటుచేసుకుంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో పట్టణ వ్యాప్తంగా సంచలనం రేగింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. పినపాక మండలంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన తోలేం అరుణ నిండు గర్భిణీ స్త్రీ. పురిటి నొప్పులతో ఈ నెల 28న మణుగూరు ఏరియా ఆసుపత్రిలో చేరింది. శనివారం రోజు తెల్లవారుజామున పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు వైద్యులకు సమాచారం అందించారు. వైద్యులు వెంటనే గర్భిణీ స్త్రీ అరుణకు




నార్మల్ డెలివరీ చేసేందుకు ప్రయత్నించారు. గర్భంలో శిశువు 3.6 కేజీలు ఉండడంతో డెలివరీ ఇబ్బందికరంగా మారింది. డెలివరీ పూర్తయ్యాక పండంటి బాబుకు జన్మనిచ్చినా ఆ బాబు చనిపోయాడు. ఈ విషయాన్ని గమనించిన వైద్యులు వెంటనే 108 లో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి



వైద్యం కోసం తరలించారు. భద్రాచలంలో వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు అప్పటికే శిశువు మృతి చెందిందని తెలిపారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే తన బాబు చనిపోయాడని వైద్యుల పై చర్యలు తీసుకోవాలని బాధితుడు తోలం శంకర్ డిమాండ్ చేస్తున్నారు.

## నామినేషన్ స్వీకరణను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా/నల్లబెల్లి: నవంబర్ 30 తెలంగాణ పత్రిక

గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆదివారం నల్లబెల్లి మండల కేంద్రంతో పాటు నారక్కపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ కేంద్రాల్లో నామినేషన్ స్వీకరణను పరిశీలించారు. జిల్లాలో రెండవ దశలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ నాలుగు మండలాల్లో నేటి నుండి ప్రారంభమై నందున ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. నామినేషన్ సెంటర్



వద్ద ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ ద్వారా అందిస్తున్న వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, విధుల పట్ల పూర్తి అవగాహన



కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడిఓ తదితరులు ఉన్నారు.

# నూతన బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన




- జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట/ దుగ్గొండి నవంబర్ 30 తెలంగాణ పత్రిక

భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ అధ్యక్షతన మండల కమిటీ ఏర్పాటు చేసిన నూతన బీజేపీ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల ప్రతాప్ రెడ్డి వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో సర్పంచ్ అభ్యర్థుల కు వార్డు సభ్యులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామపంచాయతీలో వైకుంఠధామాలు కావచ్చు, రైతు వేదికలు



కావచ్చు, సీసీ రోడ్లు కావచ్చు, వీధి ఎల్ఈడి లైట్లు కావచ్చు, మరుగుదొడ్ల నిర్మాణం కావచ్చు, ప్రతి ఒక్క రూపాయి కూడా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారే ఇస్తున్నారని, రైతులకు ఫసల్ బీమా యోజన కావచ్చు యూరియా సబ్సిడీ పేదలకు అందుతున్న ప్రతి ఒక్క పథకం నరేంద్ర మోడీ ప్రభుత్వమే ఇస్తుందని అన్నారు, ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటూ ప్రజలను దోచుకుంటూ తింటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు బూటకు మాటలతో ఇంకెన్నాళ్లు పబ్బం గడుపుతుందని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి ఉంటే ఇచ్చిన ఆరు గ్యారెంటీలు నెరవేర్చి స్థానిక సంస్థల్లో పోటీ చేయాలని లేకుంటే ప్రజలే బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల నాయకులు యువమోర్చా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయండి

**- హుస్నాబాద్ ను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం**
**- గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేస్తాం**
**- మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్ తెలంగాణ పత్రిక 30

హుస్నాబాద్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్ది ఉత్తర తెలంగాణ కోనసీమ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. డిసెంబర్ 3 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో పర్యటిస్తుండడంతో సిద్దిపేట కలెక్టర్ హైమవతితో కలిసి సీఎం సభకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. సభకు జన సమీకరణ బాగా జరుగుతుండడంతో పాటు వచ్చే వారికి తాగునీటి సౌకర్యాలు , పార్కింగ్ ప్రదేశాలు ,బద్రత తదితర వాటిపై అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశా నిర్దేశం చేశారు. హుస్నాబాద్‌లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా తో మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు హుస్నాబాద్‌లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ కి , (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్)కు శంకుస్థాపన చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. రాజీవ్ రహదారి నుండి హుస్నాబాద్ వరకు 4 లేన్ కు, అక్కన్నపేట నుండి హుస్నాబాద్ రోడ్డుకు ,కోహెడ లో నిర్మించడానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కి ,గిరిజన గ్రామాలకు లింక్ రోడ్లకు శంకుస్థాపన చేయనున్నారు. ఇప్పటికే స్విమ్మింగ్ పూల్ ,వెటర్నరీ హాస్పిటల్ ,ఫిష్ మార్కెట్ , వెజిటబుల్ మార్కెట్ ప్రతిపాదనలు చేశారని వాటికి సంక్షన్ రాగానే వాటి శంకుస్థాపన చేస్తామని తెలిపారు. హుస్నాబాద్ మున్సిపాల్టీ అభివృద్ధికి కేటాయించిన 20 కోట్లు అభివృద్ధి పనులకు , 8 కోట్ల



రూపాయలతో హుస్నాబాద్ లో అధునాతన డ్రైవింగ్ ట్రాక్ తో కూడిన ఆర్టీఏ కార్యాలయానికి ,6 కోట్ల రూపాయల తో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటుకు , ఉమ్మాపూర్ లో ఉన్న ఫారెస్ట్ లో వాకింగ్ ట్రాక్, ఇతర మౌలిక సదుపాయాలతో 10 కోట్ల రూపాయలతో అర్బన్ పార్క్ ఏర్పాటు కు శంకుస్థాపన చేస్తారూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి కింద మహిళా సంఘాల కింద బస్సులు ఇస్తారు. హైదరాబాద్ నుండి హుస్నాబాద్ ఎక్స్ ప్రెస్ బస్సు ప్రారంభిస్తారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు హాస్టల్ కి వెళ్లడానికి దూరం అవుతుండడంతో 70 మంది విద్యార్థులకు సైకిల్ లు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. ఫేజ్ 1కింద కరీంనగర్ కొత్తపల్లి హుస్నాబాద్‌కి ఫోర్ లైన్ రోడ్డుకి ,250 పడకల ఆసుపత్రి కి శంకుస్థాపన చూసుకొని పనులు కొనసాగుతున్నాయన్నారు. ఎల్లమ్మ చెరువు ,మహా సముద్రం గండి టూరిజం అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.పల్లె చెరువు ,కొత్త చెరువు అభివృద్ధి జరుగుతుందన్నారు. హుస్నాబాద్ లో రింగ్ రోడ్డు ఉండాలి ,కబడ్డీ అకాడమీ, డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీ , స్టేడియం అభివృద్ధి ,డిగ్రీ కాలేజీ పక్కన స్థలంలో పార్క్ అభివృద్ధి కి ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేస్తున్నారు వంగరలో నవోదయ పాఠశాలకు చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు. ఎల్కతుర్తి లో జంక్షన్ అభివృధి చేసుకున్నామని అక్కడే ఐఐటీ బాసర ఏర్పాటు కు కృషి చేస్తున్నాంమని హామీ ఇచ్చారు. గోడౌన్ ల నిర్మాణాలకు మంజూరు అయిందనీ, హుస్నాబాద్ లో పారిశ్రామిక కారిడార్ కి భూసేకరణ పూర్తయిందని దీని ద్వారా ఉపాధి కల్పన జరిగి ఆర్థిక వృద్ధి సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గౌరవెల్లి కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు అవుతున్నాయని ప్రాజెక్ట్ పూర్తి చేసి హుస్నాబాద్ సస్య శ్యామలం చేస్తామని తెలిపారు.ప్రజా పాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు , సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు , మహిళలకు చీరలు, సున్నా వడ్డీ రుణాలు , పంపిణీ జరుగుతుందని ,గ్రామగ్రామాన స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశామని తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటన సర్పంచ్ ఎన్నికలపై చిగురు మామిడి, హుస్నాబాద్ రూరల్ , టౌన్ , ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాలతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయడానికి జన సమీకరణ లో భాగంగా ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో వ్యవహరించాల్సిన తీరు పై నేతలకు దిశా నిర్దేశం చేశారు.నియోజకవర్గంలోని అన్ని మండలా ల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తున్న అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేయాలనీ సూచించారు.అందుకోసం నేతలంతా సమన్వయం చేసుకోవాలని సూచించారు. పార్టీ బలో పేతం దిశగా చర్యలు తీసుకుంటూ ఇతర పార్టీల నుండి చేరాలనుకునే నేతలు స్థానిక నేతల సమ్మతితో చేరేలా చర్యలు తీసుకోవాలని మండల అధ్యక్షులకు సూచించారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తున్న అభ్యర్థి ఒక్కరే ఉండి వారు గెలవడానికి మిగిలిన నేతలంతా ఐక్యంగా పని చేయాలనీ ఆదేశించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు అయిన నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు ,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు,200 జీ యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్, సన్న వడ్లు బోనస్ , రుణమాఫీ ,రైతు భరోసా , ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. తన గెలుపు కు ఎలా పని చేశారో మీ అందరి గెలుపు కోసం పనిచేస్తా అని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు , ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# చారిత్రాత్మక ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభానికి సమగ్ర ఏర్పాట్లు చేయాలి

**- అధికారులు క్రమశిక్షణతో బాధ్యతలు నిర్వర్తించాలి.**
**- ఉమ్మడి ఖమ్మం జిల్లాలోరహదారులు, నీటిపారుదల, విద్యుత్ రంగాల అభివృద్ధి.**
**- గోదావరి జలాలను ప్రతి ఎకరకు చేరవేసే దిశగా అడుగులు.**
**- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల సమీక్షలో రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 30 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 2న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేయనున్న సందర్భంలో, ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆదివారం సమగ్రంగా పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, రాహుల్ తదితర అధికారులు పాల్గొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముందుగా శిలాఫలకం ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం యూనివర్సిటీ ప్రాంగణాన్ని పర్యవేక్షించి, జరుగుతున్న పనుల పురోగతిని వివరంగా తెలుసుకున్నారు. సభాస్థలాన్ని సందర్శించిన మంత్రి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లపై అధికారుల నుండి వివరాలు తెలుసుకొని సూచనలు ఇచ్చారు. తరువాత యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొని ఏర్పాట్లను సమీక్షించారు. పత్రికా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, భూగోళ శాస్త్రాలు, సహజ వనరులు, ఖనిజ పరిశోధనలకు ప్రధాన కేంద్రంగా నిలిచే విధంగా దేశంలోనే ప్రత్యేకత కలిగిన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని తెలిపారు. గతంలో సింగరేణి నిర్వహించిన 'స్కూల్ ఆఫ్ మైన్స్' అనుభవాన్ని గుర్తుచేస్తూ, జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ స్థాపనకు చేసిన కృషి గురించి వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విశ్వవిద్యాలయం లేమి నేపథ్యంలో ప్రత్యేక యూనివర్సిటీ అవసరాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి వెంటనే ఆమోదం తెలపడంతో ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుందని చెప్పారు. కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలతో రూపొందించిన ప్రతిపాదనను ప్రభుత్వం



నిపుణులతో ఆరు నెలలపాటు పరిశీలించి, సాధ్యతా నివేదిక ఆధారంగా అసెంబ్లీలో ప్రకటించిందని మంత్రి వివరించారు. ఖనిజ సంపదలకు పుట్టినిల్లు'గా పేరుగాంచిన కొత్తగూడెం జిల్లా, అరుదైన ఖనిజ సంపద లభ్యమయ్యే ప్రాంతంగా ఉండడంతో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనకు అత్యుత్తమ ప్రదేశమైందని మంత్రి తెలిపారు. దేశ ఆర్థిక సంస్కరణలకు మార్గదర్శకుడైన, పదేళ్లు భారత ప్రధానిగా పనిచేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి సేవలను గౌరవిస్తూ యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, మంత్రివర్గం మరియు అసెంబ్లీ దీనిని ఆమోదించాయని వివరించారు. జాతీయ రహదారి పక్కనే అభివృద్ధి చెందుతున్న ఈ యూనివర్సిటీ భవిష్యత్తులో ప్రపంచ స్థాయి పరిశోధనా సంస్థగా నిలవనున్నదని అన్నారు. పాల్వంచలో గడువు పూర్తి చేసిన విద్యుత్ పతి కేంద్రాలను తొలగించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పర్యావరణహిత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణానికి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపినట్లు తెలిపారు. అలాగే కొత్తగూడెం బైపాస్ రహదారి కోసం 420 కోట్ల రూపాయలతో జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించారని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీలో హాస్టల్ సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలో మంజూరు పొందనున్నట్లు తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్‌లో భాగంగా డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్ నిర్మాణానికి అవసరమైన 3400 కోట్ల నిధులు ముఖ్యమంత్రి ఆమోదించినట్లు వెల్లడించారు. పినపాక, మరెళ్లపాడు, తుమ్మలచెరువు , సింగం భూపాలం, అశ్వరావుపేట, అన్నదైవంపాడు, ముకమామిడి అభివృద్ధితోపాటు డిస్ట్రిబ్యూటర్ కెనాల్ భూసేకరణకు నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. దీని ద్వారా వైరా, సత్తుపల్లి, మధిర, అశ్వరావుపేట, కొత్తగూడెం, పినపాక నియోజకవర్గాలకు గోదావరి జలాలు అందనున్నాయని చెప్పారు. కొత్తగూడెం-ఇల్లందు-హైదరాబాద్ రహదారి నిర్మాణానికి ఆమోదం లభించగా పనులు ప్రారంభించబడ్డాయని మంత్రి తెలిపారు. భద్రాచలం-మణుగూరు- ఏటూరు నాగారం -చౌటాల రహదారి నిర్మాణం కోసం అటవీ శాఖ రెండు లైన్ల రహదారికి అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు పనులు పురోగతిగా ఉన్నాయని తెలిపారు. ఖమ్మం కేంద్రంగా సూర్యాపేట-రాజమహేంద్రవరం-నాగపూర్-అమరావతి రహదారులు పూర్తి కానున్నాయని, ఖమ్మం-భద్రాద్రి జిల్లాల అభివృద్ధి కోసం రింగురోడ్లు కూడా ఆమోదించబడ్డాయని వివరించారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధిలో భాగంగా రహదారులు, నీటిపారుదల విద్యుత్ రంగాలలో అనేక కార్యక్రమాలు చేపడు తున్నట్టు మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ, పాల్వంచ పునర్జీవనంలో భాగంగా విద్యుత్ ఉపకేంద్రాల మంజూరు ప్రజల్లో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. కొత్తగూడెం పట్టణంలో సింగరేణి సహకారంతో నూతన బస్టాండ్ నిర్మించేందుకు, పాల్వంచలో జెన్‌కో సహకారంతో ఆధునిక బస్టాండ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిని ప్రతిబింబించేలా అన్ని సౌకర్యాలతో బస్టాండ్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకుని, కొత్తగూడెం జిల్లాలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపన గర్వకారణమని ఎమ్మెల్యే తెలిపారు. డిసెంబర్ 2న జరిగే యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తరువాత ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్ని శాఖల వారీగా చేపడుతున్న పనుల పురోగతిని, బాధ్యతల అప్పగింపును మంత్రి కి వివరించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్యమంత్రి పర్యటనకు చేపడుతున్న భద్రతా చర్యలు, ఏర్పాట్లను వివరిం చారు. శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న ఏర్పాట్లను మంత్రి వ్యక్తిగతంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భూ పరిశోధనల వంటి రంగాల్లో దేశస్థాయిలో విద్యార్థులకు ఉపయోగ పడే ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో అధికారులు అత్యంత క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వర్తించా లన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను సమగ్రంగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పర్యటన సజావుగా సాగేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## జన్నారంలో పులి సంచారం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



జన్నారం మండల ప్రతినిధి నవంబర్30(తెలంగాణ పత్రిక)

జన్నారం అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తుందని, ప్రజలు అప్రమత్తం గా ఉండాలని జన్నారం అటవీశాఖ ఎఫ్డిఓ రామ్మోహన్ సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 3రోజుల క్రితం ఇందన్ పల్లి శివారులో పులి సంచారాన్ని గుర్తించామన్నారు. అప్పటినుండి ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు.అటవీ శాఖ ఏర్పాటు చేసిన కెమెరాల ద్వారా పులి కదలికలను గమనించామన్నారు. అడవిలోకి ఎవరు వెళ్ళ వద్దని ఆయన కోరారు. మహారాష్ట్ర పులి అడవిలో సంచరిస్తూ ఉండవచ్చుని, అందరూ జాగ్రత్తగా ఉండాలనీ ఎఫ్డిఓ సూచించారు.

## పొన్కల్ నామినేషన్ కేంద్రం పరిశీలన



జన్నారం మండలం ప్రతినిధి నవంబర్30(తెలంగాణ పత్రిక)

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను పోలీసు అధికారులు పరిశీలించారు. ఆదివారం ఉదయం పొన్కల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ కేంద్రాన్ని మంచిర్యాల ఉమెన్స్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్,స్థానిక ఎస్సై గొల్లపల్లి అనూష పరిశీలించారు.అనంతరం వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ పరిశీలన ప్రశాంతంగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

**- మాజీ సర్పంచ్ ఐరేని నర్సయ్య**

కామారెడ్డి ,నవంబర్ 30,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ అన్ని రంగాలలో అభివృద్ధికి తాను సాయి శక్తుల కృషి చేస్తానని మాజీ సర్పంచ్ ఐరేని నరసయ్య అన్నారు. ఆదివారం దోమకొండ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అనుభవం ఉందని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించుటకు తాను ముందు ఉంటానని గ్రామస్తులు అందరూ తనతో సహకరించి గెలిపిం చాలని ఆయన కోరారు దోమకొండ మునుముందు ఎమ్మెల్యే నియోజక వర్గ అయ్యే అవకాశం ఉన్నదని దోమకొండలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తాను గతంలోనూ డిగ్రీ కాలేజీ కోసం విరాళ దీక్షలు చేపట్టడం జరిగిందని చేస్తానని అందుకు అందరు సహకారం కావాలని ఆయన కోరారు. గ్రామ అభివృద్ధికి అన్ని వర్గాలు కులాలు తనకు సహకరించాలని ఆయన కోరారు.

## స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో కలిసిన లచ్చాపురం గ్రామస్తులు

**- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే జారె**



అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 30, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం రాచూరుపల్లి పంచాయతీ లచ్చాపురం గ్రామంలో ఎస్సీ కాలనీ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి మేము కూడా ఈ కాంగ్రెస్ పార్టీలో పాలిభాగస్తులము కావాలని స్వచ్ఛందంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశా కమిటీ సభ్యురాలు యేసు మణి ద్వారా అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో 18 కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది కొత్తగా జాయిన్ అయినటువంటి వారు కాంగ్రెస్ పార్టీలో మేము జాయిన్ అవ్వడం చాలా సంతోషంగా ఉందని వారి ఆనందాన్ని వ్యక్తపరిచారు.